www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 45 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం సెప్టెంబర్ 21,2026 | పేజీలు:12 | వెల.10/-

## వెయ్యి డ్రోన్లతో..

రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్..!



2లో



## ఇందిరమ్మ ఫ్లాట్ల లబ్ధిదారులకు నేటి నుంచి అలాట్‌మెంట్ లెటర్లు

- వాట్సప్, ఎస్సెమ్మెస్ ద్వారా నేరుగా పత్రాలు
- హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్‌లోనూ డౌన్‌లోడ్ సౌకర్యం
- రాయదుర్గంలో 480 ఇందిరమ్మ ఫ్లాట్లు
- సోమవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన
- రూ.50 లక్షల విలువైన ఫ్లాట్.. లబ్ధిదారులకు రూ.6 లక్షలకే
- ఒక్కో ఫ్లాట్‌కు రూ.5 లక్షల సబ్సిడీ
- 2.85 ఎకరాల్లో రూ.750 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టు

**హైదరాబాద్:**
ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్రకటించింది. లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు నేరుగా వాట్సప్, ఎస్సెమ్మెస్ ద్వారా ఈ పత్రాలను పంపనున్నారు. అలాగే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

మరోవైపు శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. మల్కం చెరువు వెనుక భాగంలో సుమారు రూ.750 కోట్లకు పైగా విలువైన 2.85 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇక్కడ మొత్తం 480 ఫ్లాట్లను నిర్మిస్తారు. నాలెడ్జ్ సిటీ లాంటి ప్రధాన ప్రాంతంలో, మార్కెట్లో దాదాపు రూ.50 లక్షల విలువ చేసే ఒక్కో ఫ్లాట్‌ను... కేవలం రూ.6 లక్షలకే ప్రభుత్వం అందిస్తోంది. భూమి ఖర్చును పూర్తిగా భరిస్తున్న సర్కార్.. ఒక్కో ఫ్లాట్‌కు రూ.5 లక్షల చొప్పున సబ్సిడీని ఇస్తోంది. కాగా, మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి లబ్ధిదారులు కుటుంబ సమేతంగా హాజరు కావాలని హౌసింగ్ బోర్డు అధికారులు విజ్ఞప్తి చేశారు.



2లో..

## కోదాడ మెగా

### జాబ్ మేళాకు భారీ స్పందన

- 350 కంపెనీలు.. 30 వేల మందికిపైగా నమోదు
- 5,725 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్
- గ్రామీణ యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు
- ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్, తయారీ రంగాల కంపెనీల పాల్గొనడం
- సూర్యాపేట సహా 5 జిల్లాల యువతకు అవకాశాలు
- ప్రత్యక్ష ఇంటర్వ్యూలతో అభ్యర్థుల ఎంపిక
- గ్రామీణ ఉపాధి కల్పనలో మైలురాయి: స్పీకర్ ప్రసాద్‌కుమార్

**హైదరాబాద్:**
విద్యావంతులైన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేయాలన్న లక్ష్యంతో నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతమైంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో సుమారు 350 కంపెనీలు ఒకే వేదికపైకి రాగా, 30 వేల మందికిపైగా ఉద్యోగార్థులు నమోదు చేసుకున్నారు. వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 5,725 మంది అభ్యర్థులు తదుపరి నియామక ప్రక్రియకు షార్ట్‌లిస్ట్ అయ్యారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి నేతృత్వంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఈ భారీ నియామక కార్యక్రమం గ్రామీణ నిరుద్యోగ సమస్యను ప్రధానాంశంగా తీసుకుంది. భౌగోళిక దూరం, ఉద్యోగ సమాచార లోపం, ఆర్థిక పరిమితుల కారణంగా ప్రముఖ సంస్థలను చేరుకోలేకపోతున్న గ్రామీణ యువతకు స్థానికంగానే అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన యువత ఈ మేళాలో పెద్ద సంఖ్యలో



## ఆ అసైన్డ్ భూములను ఎందుకు పంచలేదు: ఎంపీ చామల

**హైదరాబాద్:**
నిజాం ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎక్కువని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని అజీజ్‌నగర్‌లో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. అనంతరం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

2లో



## కోర్టు ధిక్కరణ కేసులో LB నగర్ మాజీ ఏసీపీకి నెల రోజుల జైలు శిక్ష

**హైదరాబాద్:**
మాజీ ఏసీపీ ఎ.కృష్ణయ్యకు తెలంగాణ హైకోర్టు బిగ్ షాకిచ్చింది. కోర్టు ధిక్కరణ కేసులో న్యాయస్థానం ఆయనకు నెల రోజుల కఠిన కారాగార శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. ఈ మేరకు హైకోర్టు జస్టిస్ కే.సుజన శుక్రవారం (సెప్టెంబర్ 18) ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, జడ్జిమెంట్ పై అప్పీల్ చేసుకునేందుకు వీలుగా కోర్టు ఆయనకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.



2లో

## TRS అధికారంలోకి వస్తే ఫ్రీ విద్య, వైద్యం: కవిత

- విద్య, వైద్యం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు
- పాలమూరులో 10 లక్షల ఎకరాలకు నీళ్లు: కవిత
- రైతులకు నీళ్లు, యూరియా, కరెంట్ అందడం లేదని ఆరోపణ
- ప్రజాసమస్యలు వదిలి నేతలు బూతులు తిట్టుకుంటున్నారు
- ఎల్‌నినో, భూగర్భ జలాల తగ్గుదలతో రైతుల ఇబ్బందులు
- కొడంగల్ కోస్గిలో 'పాంచజన్య శంఖరావం' సభ

హైదరాబాద్:
రాష్ట్రంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలో వస్తే విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని పార్టీ చీఫ్ కవిత ప్రకటించారు. విద్య, వైద్యం కోసం లక్ష కోట్లు అయిన ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం (సెప్టెంబర్ 20) కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో పాంచజన్య శంఖరావం పేరుతో టీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది.

## మీ ఆస్తులు..

### మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?


- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్
- మహిళలకు రూ.2,500 హామీ ఏమైంది?: హరీశ్‌రావు
- 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్న
- ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపేశారని విమర్శ
- కాంగ్రెస్ నేతల భూ కబ్జాలపై మాట్లాడితే దాడులా? అని ఆగ్రహం
- రాష్ట్ర నిధుల కోసం ఎంపీలు దిల్లీలో పోరాడాలని సూచన
- తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



2లో..

**మోటకొండూరు:**
కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?" అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఆపేశారని విమర్శించారు. యాదాద్రి జిల్లా మోటకొండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## జైశంకర్‌కు ఈసీ SIR నోటీసులు



2లో

- భార్య క్యోకో జైశంకర్‌కూ నోటీసులు
- 'అన్‌మ్యాప్‌డ్ విత్ లాస్ట్ 'సర్' కింద చర్యలు
- 2002 'సర్' వివరాలతో మ్యాపింగ్ కాకపోవడంతో నోటీసులు
- న్యూఢిల్లీ సుందర్‌బాగ్‌లో జైశంకర్ దంపతులకు ఓటు
- సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ కుటుంబానికీ నోటీసులు
- మాజీ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది దంపతులకూ నోటీసులు



2లో..

## మంజీరా ఫేజ్--2లో భారీ లీకేజీ.. హైదరాబాద్ లోని ఈ ఏరియాల్లో ఉండే పబ్లిక్ నీళ్లు పొదుపుగా వాడుకోకపోతే కష్టమే !

**హైదరాబాద్:**
మంజీరా ఫేజ్--2లో భారీ లీకేజీ కారణంగా హైదరాబాద్ సిటీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బీరంగూడ కమాన్ వద్ద 1500 ఎంఎం వ్యాసం గల పైప్‌లైన్ లీకేజీ అయింది. పటాన్‌చెరు--హైదర్‌నగర్ పంపింగ్ మెయిన్ పైప్‌లైన్‌లో భారీ లీకేజీ కావడంతో లీకేజీ నివారణకు జలమండలి అత్యవసర మరమ్మతు పనులు చేసింది.

## హైదరాబాద్‌లో ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్

హైదరాబాద్:
డ్రగ్స్ నెట్‌వర్క్‌పై ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్ చేపట్టింది. అంతర్జాతీయ డ్రగ్స్ రవాణా ముఠా గుట్టు రట్టయ్యింది. డెడ్ డ్రాప్ పద్ధతిలో డ్రగ్స్ సప్లై చేస్తూ.. వాట్సాప్, గూగుల్ మ్యాప్స్ ద్వారా విక్రయాలు జరుపుతున్నారు. 36 గంటల పాటు ఈ ఆపరేషన్ చేపట్టిన ఈగల్ ఫోర్స్.. 31 మంది క్యారియర్లు, 230 మంది వినియోగదారులను గుర్తించింది. ఒడిశాకు చెందిన పలువురు కీలక ముఠా సభ్యులను ఈగల్ ఫోర్స్ అరెస్ట్ చేసింది. 23 మంది బాధితులకు డి–అడిక్షన్ పూర్తి కాగా.. వారిని కోర్టు ముందు హాజరుపర్చగా.. ఎన్డీపీఎస్ యాక్ట్ సెక్షన్ 64-A కింద పునరావాసం పొందిన వారికి న్యాయస్థానం మినహాయింపు ఇచ్చింది. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని.. పాన్ షాపుల యాజమాన్యాలకు ఈగల్ ఫోర్స్ హెచ్చరికలు జారీ చేసింది.

EAGLE FORCE
ELITE ACTION GROUP FOR DRUG LAW ENFORCEMENT



2లో..

## వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో పైకప్పు పెచ్చులూడి పలువురికి గాయాలు

# కోర్టు ధిక్కరణ కేసులో LB నగర్ మాజీ ఏసీపీకి నెల రోజుల జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి
అప్పటి వరకు తీర్పును సస్పెండ్ చేసింది. ప్రపంచపటాలు పరిశీలించండి
వ్యాపారవేత్త కట్టా వంశీ కృష్ణపై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో వరకట్న హత్య కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ అప్పటి ఎల్ బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య నిందితుడిని అరెస్ట్ చేశారు. కోర్టు ఆర్డర్స్ ఉన్నప్పటికీ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ వంశీ కృష్ణ హైకోర్టును ఆశ్రయించాడు.
పోలీసులు తనను నిరంతరం వేధిస్తున్నారని, హైకోర్టు ఉత్తర్వుల గురించి చెప్పినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదని, కేసు రికార్డులలో తనను పరారీలో ఉన్నట్లు తప్పుగా చూపించారని నిందితుడు పిటిషన్?లో పేర్కొన్నాడు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు జస్టిస్ కే.సుజన ఏసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏసీపీ కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసినట్లు నిర్ధారిస్తూ అతడికి నెలరోజుల పాటు కఠిన జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితుడిని అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వును పొడిగించిన విషయం ఏసీపీ కృష్ణయ్యకు తెలియదని, నేరం తీవ్రత దృష్ట్యానే ఆయన అలా వ్యవహరించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.
ఏసీపీ కోర్టుకు బేషరతుగా క్షమాపణ కూడా చెప్పారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఉత్తర్వును పొడిగించారో లేదో తనిఖీ చేయడం అధికారి బాధ్యత అని పేర్కొన్న న్యాయస్థానం.. ఏసీపీ వివరణ, క్షమాపణను తిరస్కరించింది. పీపీ అభ్యర్థన మేరకు ఏసీపీ అప్పీల్ దాఖలు చేసుకునేందుకు వీలుగా న్యాయమూర్తి ఆ ఉత్తర్వు అమలును నాలుగు వారాల పాటు నిలిపివేశారు.

# విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు ‘సర్’ నోటీసులు

మొదటిపేజీ తరువాయి
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పలువురు ప్రముఖులకు ఎన్నికల సంఘం నోటీసులిస్తోంది. ఇప్పటికే దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులివ్వడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తోపాటు ఆయన భార్య క్యోకో జైశంకర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. ‘అన్‌మ్యాప్‌డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్’ కింద ఈ నోటీసులు జారీ అయ్యాయి. వారి ప్రస్తుత వివరాలను ఎస్ఐఆర్-2002 వివరాలతో మ్యాపింగ్ చేయకపోవడంతోనే నోటీసులు జారీ చేసినట్లు ఈసీ వెల్లడించింది. జైశంకర్, ఆయన భార్యకు న్యూదిల్లీ అసెంబ్లీ పరిధిలోని సుందర్‌బాగ్‌లో ఓటు హక్కు ఉంది.
మరోవైపు సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ భార్య షెబా బ్రిట్టాస్, కుమారుడు ఆనంద్‌కు కూడా ‘సర్’ నోటీసులు అందాయి. గత రికార్డులతో షెబా పేరు సరిపోలకపోవడంతో ఆమెకు, ఆనంద్‌కు నోటీసులు జారీ అయ్యాయి. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య సునీతా ద్వివేదికి కూడా ‘అన్‌మ్యాప్‌డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్’ కింద నోటీసులిచ్చినట్లు తెలుస్తోంది.

# TRS అధికారంలోకి వస్తే ఫ్రీ విద్య, వైద్యం: కవిత

మొదటిపేజీ తరువాయి
పార్టీ చీఫ్ కవిత ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు ప్రజాసమస్యలను గాలికి వదిలేసి ఒకరిని ఒకరు బూతులు తిట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయం అంటే బూతులు తిట్టుకోవడమేనా అని ప్రశ్నించారు. ఓవైపు ఎల్ నినో పరిస్థితులు మరోవైపు భూగర్భ జలాలు ఎండిపోవడంతో సాగు నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.
నీళ్లు, ఎరువులు, కరెంట్ లేక రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి రైతులకు నీళ్లు ఇచ్చే ఆలోచన లేదని ఆరోపించారు. నీళ్లు, యూరియా, పండించిన ధాన్యం కొనుగోలు కోసం రైతులు అధికారుల కాళ్లు పట్టుకోవాల్నా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పాలమూరులో 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

# మంజీరా ఫేజ్--2లో భారీ లీకేజీ.. హైదరాబాద్ లోని ఈ ఏరియాల్లో ఉండే పబ్లిక్ నీళ్లు పొదుపుగా వాడుకోకపోతే కష్టమే !

మొదటిపేజీ తరువాయి
ఈ మరమ్మతు పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు ఎండీ ఆదేశించారు. ఓ అండ్ ఎం, ట్రాన్స్‌మిషన్ అధికారుల సమన్వయంతో పనులు చేస్తున్నారు. మరమ్మతులు పూర్తయ్యాక దశలవారీగా తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు చెప్పారు.

RC పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లిలో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్ ప్రాంతాల్లోనూ నీటి ఇబ్బందులు తప్పలేదు. బీరంగూడ, అమీన్‌పూర్, భాగ్యనగర్ కాలనీ, ఎర్రగడ్డలోనూ అంతరాయం ఉంది.
ఎస్.ఆర్.నగర్, అమీర్‌పేట్ ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై ఈ పైప్ లైన్ లీకేజ్ ప్రభావం పడింది. కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, ప్రగతినగర్‌కు కూడా తాగు నీటి సరఫరాలో అంతరాయం కలిగింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది.

# మీ ఆస్తులు.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి
రేవంత్‌రెడ్డికి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. సాధారణ యువతకు లబ్ధి చేకూరలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదని ఆక్షేపించారు. “ కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు. మీ ఆస్తులు, మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? ఇక్కడ యాత్రలు చేయడం కాదు.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఎంపీలు దిల్లీలో కొట్లాడాలి. మీ యాత్రలు రేవంత్‌రెడ్డి ఇంటికి చేయండి” అని హరీశ్‌రావు అన్నారు.

**తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?: ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

కాంగ్రెస్ నేతలు ప్రైవేటు ఆస్తులపై దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?అని ప్రశ్నించారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భూముల పరిశీలనకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. దాడులు చేస్తామన్నవారిని బందోబస్తుతో పంపిస్తున్నారని, తాము నిరసన చేస్తామంటే ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదని ఆక్షేపించారు. ఫాంహౌస్‌ల చుట్టూ తిరుగుతున్న వారిని పోలీసులు ఎందుకు అడ్డుకోవట్లేదని ప్రశ్నించారు.

# కోదాడ మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

మొదటిపేజీ తరువాయి
సమాచార సాంకేతికత, ఫార్మా, తయారీ, వైద్య ఆరోగ్య రంగం, బ్యాంకింగ్, రిటైల్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన సంస్థలు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించాయి. గ్రామీణ కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నప్పటికీ, వారికి సరైన సమయంలో ఉద్యోగ సమాచారం అందడం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, సంస్థలను సంప్రదించడం, ఇంటర్వ్యూల కోసం పదేపదే నగరాలకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఒక యువకుడి గ్రామ చిరునామా లేదా కుటుంబ ఆర్థిక పరిస్థితి అతని ఉద్యోగ అవకాశాలకు అడ్డంకిగా మారకూడదన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

అర్హులైన ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న కంపెనీలు, తొలి అవకాశం కోసం నిరీక్షిస్తున్న గ్రామీణ యువతను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి మధ్య ఉన్న అంతరాన్ని ఈ మేళా తగ్గించిందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, నైపుణ్యాలను నేరుగా సంస్థల ప్రతినిధుల ముందు ప్రదర్శించడంతోపాటు సంఘటిత రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలపై అవగాహన పొందారని తెలిపారు.

గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళా అనుభవానికి కొనసాగింపుగా కోదాడలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో చేపట్టారు. పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ఐదు జిల్లాల అధికార యంత్రాంగంతో ముందస్తుగా సమన్వయం చేసుకుని యువతను పెద్ద ఎత్తున సమీకరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ కార్యక్రమానికి సహకారం అందించాయి.

జాబ్ మేళాలో పాల్గొన్న యువతను ఉద్దేశించి శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంలో కోదాడ మెగా జాబ్ మేళా రాష్ట్రంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఒకే వేదికపైకి సుమారు 350 కంపెనీలను తీసుకురావడం అసాధారణమైన ప్రయత్నమన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి భారీ ఉద్యోగ మేళాలను నిర్వహించి యువత నివసిస్తున్న ప్రాంతాలకు చేరువలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఐటీ--పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులతో వారు మాట్లాడి, ఉద్యోగ అవకాశాలు పొందిన అభ్యర్థులను అభినందించారు.

# బిహార్ టు పంజాబ్.. తప్పిపోయిన వృద్ధుడిని ఇంటికి చేర్చి!

మానసిక స్థితి సరిగా లేని ఓ వృద్ధుడు తప్పిపోగా.. ఆయన్ను బిహార్ నుంచి పంజాబ్‌లోని స్వస్థలానికి చేర్చి మానవత్వాన్ని చాటుకున్నాడో యువకుడు. పంజాబ్ లుధియానాలోని ఫతేగఢ్ గుజ్రన్ గ్రామానికి చెందిన చమన్‌లాల్ అనే వృద్ధుడు ఈ నెల 11న అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ సందర్శనకు వెళ్లి తప్పిపోయారు. ఈ క్రమంలోనే బిహార్ వెళ్లే రైలు ఎక్కి.. గయలో దిగారు. అక్కడే తచ్చాడుతుండగా.. అక్కడే ఉన్న నీరజ్ ఆయన పరిస్థితిని గమనించారు. ఎలాగైనా అతడని ఇంటికి చేర్చాలని నిర్ణయించుకున్నారు. నాలుగు రోజుల పాటు తన ఇంట్లోనే



ఆశ్రయమిచ్చారు.తప్పిపోయిన వృద్ధుడు ఊరి పేరు మాత్రమే చెప్పడంతో..



ఇంటర్నెట్ సాయంతో ఆ గ్రామాన్ని గుర్తించి పంజాబ్‌కు బయల్దేరారు.

మరోవైపు, లాల్ కుటుంబీకులు ఆయన కోసం వెతుకుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే పంజాబ్ చేరుకున్న నీరజ్.. అక్కడి స్థానికుడిని ఫతేగఢ్ గుజ్రన్ వివరాలు ఆరా తీశారు. అప్పటికే లాల్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చూసిన ఆ వ్యక్తి.. ఆయన్ను గుర్తుపట్టారు. వృద్ధుడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా.. వారు వెంటనే అక్కడికి చేరుకున్నారు. లాల్ క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో వారు ఎంతో సంతోషించారు. మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారని వృద్ధుడి మనవడు సుఖ్‌చైన్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు

# ఆ కట్టడాన్ని.. సైనిక కాంప్లెక్స్‌గానూ తీర్చిదిద్దుతాం: ట్రంప్

దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలో ఓ భారీ విజయ తోరణాన్ని నిర్మించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికలు రచిస్తున్న విషయం తెలిసిందే. ఈ కట్టడం విషయంలో తాజాగా ఆయన కీలక ప్రకటన చేశారు. డ్రోన్లు, స్నైపర్‌లను మోహరించడంతోపాటు మందుగుండు సామగ్రిని సైతం నిల్వ చేసే సైనిక కాంప్లెక్స్‌గానూ ఈ కట్టడాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు.“ప్రపంచంలోని 59 అగ్ర నగరాలు, రాజధానుల్లో.. ఒక్క వాషింగ్టన్ డీసీలోనే విజయ తోరణం లేదు. కానీ, ఇప్పుడు అన్నింటికన్నా గొప్ప కట్టడాన్ని నిర్మిస్తాం. సైన్యం అభ్యర్థన మేరకు, దేశ భద్రత ప్రయోజనాల దృష్ట్యా.. ప్రతిపాదిత 250 అడుగుల ఎత్తయిన ఈ




నిర్మాణాన్ని అత్యున్నత శ్రేణి సైనిక సముదాయంగానూ మార్చేందుకు అంగీకరించాను. పెద్దసంఖ్యలో డ్రోన్లు, స్నైపర్‌లను మోహరించేందుకు,

అదేవిధంగా మందుగుండు సామగ్రిని నిల్వ ఉంచేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దుతాం” అని ట్రంప్ ‘ట్రూత్ సోషల్’ వేదికగా పోస్టు పెట్టారు.
ఆర్లింగ్టన్ మెమోరియల్ బ్రిడ్జికి ఆనుకుని ఉన్న రిసెప్టివ్ సర్కిల్ వద్ద ఈ తోరణాన్ని నిర్మించేందుకు ప్రతిపాదించారు. వాషింగ్టన్ డీసీపై తన శాశ్వత ముద్ర వేసేందుకు ట్రంప్ చేపడుతున్న అనేక ప్రాజెక్టుల్లో ఇదీ ఒకటి. వైట్ హౌస్ బాల్‌రూమ్, లింకన్ మెమోరియల్ రిఫ్లెక్టింగ్ పూల్ పునరుద్ధరణ, ఈస్ట్ పొటోమాక్ పార్క్‌లో గోల్ఫ్ కోర్సు పునర్నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి.

# ఆ అసైన్డ్ భూములను ఎందుకు పంచలేదు: ఎంపీ చామల

మొదటిపేజీ తరువాయి
“ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ భూముల పరిశీలనకు వచ్చాం. కేటీఆర్‌కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయి హరీశ్‌రావుకు ఉద్యమ సమయంలో లేని ఫామ్‌హౌస్ ఇప్పుడు ఎలా వచ్చింది కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదు ఆ భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారు” అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.

# వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో పైకప్పు పెచ్చులూడి పలువురికి గాయాలు

మొదటిపేజీ తరువాయి
వరంగల్ నగరంలోని ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు పెచ్చులూడి పలువురికి గాయాలయ్యాయి. ఆరోగ్య శ్రీ వార్డులో ఆదివారం ఉన్నట్టుండి పైకప్పు పెచ్చులూడి ఒక్కసారిగా కిందపడ్డాయి. ఆ సమయంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారయ్య, మస్తాన్, స్వరూపలతో పాటు వారిని పరామర్శించేందుకు వచ్చిన వారికి, ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులకు గాయాలయ్యాయి. ఆసుపత్రి సిబ్బంది వెంటనే వారిని అత్యవసర విభాగానికి తరలించారు. గతంలోనూ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామ్ కుమార్ రెడ్డి పరామర్శించారు.

# 93 ఏళ్ల వృద్ధురాలి డ్రైవింగ్.. కారు బీభత్సంలో ఒకరు మృతి

అమెరికాలోని న్యూజెర్సీలో కారు బీభత్సం సృష్టించింది. రద్దీగా ఉండే ఓ రెస్టరంట్ వద్ద జన సమూహంపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఏడుగురు గాయపడ్డారు. లావాలెట్‌లోని మెక్స్ గ్రిల్ హోటల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.రెస్టరంట్ వద్దకు కారులో వచ్చిన ఓ 93 ఏళ్ల వృద్ధురాలు.. ఎదురుగా పార్క్ చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో బ్రేకులకు బదులు పొరపాటున యాక్సిలరేటర్ తొక్కినట్లు తెలుస్తోంది. దీంతో రెస్టరంట్ బయట కూర్చున్న కస్టమర్లపైకి వాహనం దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 53 ఏళ్ల మహిళ చనిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. డ్రైవింగ్ చేస్తున్న వృద్ధురాలికి కూడా స్వల్ప గాయాలైనట్లు సమాచారం.

# వెయ్యి డ్రోన్లతో.. రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్..!



మొదటిపేజీ తరువాయి
రష్యా-ఉక్రెయిన్ మధ్య దాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి ఉక్రెయిన్ దళాలు రష్యాపై ఏకంగా వెయ్యికిపైగా డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. మాస్కోలోని పలు ప్రదేశాలే లక్ష్యంగా దాడులు చేపట్టినట్లు ఉక్రెయిన్ సైన్యం వెల్లడించింది. మాస్కో ఆయిల్ రిఫైనరీకి సమీపంలోనూ ఈ దాడులు జరగడంతో అక్కడ పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. భారీగా పొగ వ్యాపించింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశ రాజధానిపై ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారని మాస్కో మేయర్ పేర్కొన్నారు. మరో 450 ఉక్రెయిన్ డ్రోన్లను తమ దళాలు కూల్చివేశాయన్నారు.
పలు డ్రోన్లు మాస్కోలోని కీలక ఆయిల్ రిఫైనరీలు సహా నాలుగు భవనాలను తాకినట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు క్రిమియాపైనా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున దాడులు కొనసాగిస్తోంది. సైనిక సరఫరాలను, విద్యుత్తు వ్యవస్థల్ని స్తంభింపజేసేలా తాజా దాడులు జరిపింది. వీటి కారణంగా మాస్కోలోని ప్రధాన విమానాశ్రయాలు తాత్కాలికంగా మూతపడ్డాయి. దీంతో పలు విమానాలు రద్దుకాగా.. మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. త్వరలో రష్యా పార్లమెంటరీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మాస్కోపై ఉక్రెయిన్ దాడులు తీవ్రం చేయడం గమనార్హం.
ఈ దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ‘గత రాత్రి మాస్కోలోని అనేక ప్రాంతాలను మా దళాలు లక్ష్యం చేసుకున్నాయి. రష్యాకు చెందిన ఓ కీలక చమురు కర్మాగారం ధ్వంసమైంది. ఇందుకుగానూ మా భద్రతా దళాలు, గూఢచార విభాగం, ప్రత్యేక దళాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇకనైనా మాస్కో యుద్ధాన్ని ముగించి.. శాంతిని ఎంచుకోవాలని కోరుకుంటున్నా’ అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో శ్రీమలయప్ప

**రామభక్త హనుమంతునిపై భక్తులను కటాక్షించిన శ్రీమలయప్ప**

**తిరుమల, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన ఆదివారం శ్రీమలయప్పస్వామివారు కోదండరాముని అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.
వాహనం ముందు గజరాజులు గంభీరంగా నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ హనుమంత వాహనసేవ భక్తి పారవశ్యంతో వైభవంగా సాగింది. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ "గోవిందా... గోవిందా..." అంటూ స్వామివారిని దర్శించుకున్నారు.
హనుమంత వాహనం -- భగవద్భక్తికి ప్రతీక
శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు ఉదయం శేషాచలాధీశుడు శ్రీరామావతారంలో తన పరమభక్తుడైన హనుమంతునిపై



విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.
భక్తులలో అగ్రగణ్యుడైన హనుమంతుడు భగవంతునిపై అచంచలమైన భక్తి, సేవాభావం, శరణాగతికి ప్రతిరూపంగా నిలుస్తాడు.
గురుశిష్యులైన శ్రీరాముడు, హనుమంతుల దివ్యసంబంధం భక్తి, జ్ఞానం, సేవాతత్వాల సమన్వయాన్ని చాటిచెబుతుంది. హనుమంత వాహనంపై కోదండరాముని దర్శించుకోవడం



ద్వారా భక్తులకు భగవద్భక్తి, ధర్మనిష్ఠ, శరణాగతి భావాలు మరింతగా పెంపొందుతాయని ఆధ్యాత్మిక విశ్వాసం. ఈ వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# 45 ఏళ్ల గర్భిణికి గాంధీ ఆస్పత్రిలో విజయవంతమైన చికిత్స..

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
అత్యంత విషమ పరిస్థితిలో గాంధీ ఆస్పత్రి ఎంఐసీయు లో చేరిన 45 ఏళ్ల గర్భిణి చికిత్సకు స్పందించి కోలుకున్నారు. ఆగస్టు 27న తీవ్ర అస్వస్థతతో, ఇంట్యూబేట్ చేసిన స్థితిలో ఆస్పత్రికి తీసుకురాగా, పరీక్షల్లో పెరిపార్టుమ్ కార్డియోమయోపతి (పిపిసిఎం), తీవ్రమైన మెటబాలిక్ ఆసిడోసిస్, లెఫ్ట్ వెంట్రిక్యులర్ డైస్ఫంక్షన్, ఉన్నట్లు గుర్తించారు. గెస్టేషనల్ డయాబెటిస్, హైపర్‌టెన్షన్, హైపోథైరాయిడిజం కూడా ఉండటంతో వైద్యులు అత్యవసరంగా ఎల్ఎస్ సిఎస్ నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం మెకానికల్ వెంటిలేషన్‌తో పాటు నోరడ్రెనాలైన్, డోబుటమైన్ ఇనోట్రోపిక్ సపోర్ట్ అందించారు. ప్రారంభ ఏకోకార్డియోగ్రామ్ లో ఈఎఫ్ 34 శాతం, గ్లోబల్ ఎల్వి హైపోకినేసియా కనిపించగా, అనంతరం చికిత్సకు స్పందిస్తూ ఆగస్టు 31న ఈఎఫ్ 53 శాతానికి మెరుగుపడింది.





క్రియాటినైన్ 1.29 నుంచి 0.56 ఎంజి / డిఎల్ కు తగ్గింది. వెంటిలేటర్ నుంచి సి ప్యాప్ / బై పాప్ కు, అనంతరం పూర్తిగా రూమ్ ఎయిర్ కు విజయవంతంగా మారారు. సెప్టెంబర్ 2న ఆమె ఏబిజి కూడా స్థిరంగా నమోదైంది. సెప్టెంబర్ 3న ఐసియు నుంచి వార్డుకు తరలించేందుకు





వైద్యులు అనుమతించారు. ప్రస్తుతం ఆమె స్వయంగా శ్వాస తీసుకుంటూ, సాఫ్ట్ డైట్ తీసుకునే స్థితికి చేరుకున్నారు. ఓబిజి, క్రిటికల్ కేర్ మెడిసిన్, కార్డియాలజీ, అనస్థీషియా తదితర విభాగాల సమన్వయంతో చికిత్స అందించి ఈ క్లిష్ట కేసులో విజయవంతమైన ఫలితాన్ని సాధించారు.

# ఉండి రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ పనులు వేగం పెంచాలి

- **కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**

ఉండి రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే లైన్ క్రాసింగ్ ఫ్లైఓవర్ పనులను కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం ఆయన ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాంతానికి చేరుకుని పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫ్లై ఓవర్ పనులు నిమిత్తం రైల్వే గేట్ మూసివేయడంతో వాహనదారులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు



పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు



ప్రయాణికులకు భీమవరం నుంచి ఏలూరు వెళ్లే ప్రయాణికులకు రాకపోకలు సులభతరం కానున్నాయని తెలిపారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# అక్టోబర్ 2 నాటికి చెత్తరహిత రాష్ట్రంగా ఏపీ





- **రాష్ట్రవ్యాప్తంగా 9 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు**
- **దొంతాలి డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి పొంగూరు నారాయణ**

రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగించి, వచ్చే అక్టోబర్ 2 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. భవిష్యత్తులో చెత్త కుప్పలు పేరుకుపోకుండా రోజువారీగా వచ్చే వ్యర్థాలను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసేలా రాష్ట్రవ్యాప్తంగా 9 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.
నెల్లూరు రూరల్ పరిధిలోని దొంతాలి డంపింగ్ యార్డు, అక్కడ ఏర్పాటు చేస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను మంత్రి పొంగూరు నారాయణ మున్సిపల్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, వ్యర్థాల ప్రాసెసింగ్, ప్లాంట్ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.
గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా భారీగా లెగసీ వేస్ట్ పేరుకుపోయిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 అక్టోబర్ 2న మచిలీపట్నంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని లెగసీ వేస్ట్‌ను తొలగించాలని ఆదేశించారని చెప్పారు. ఆ మేరకు పెద్ద ఎత్తున వ్యర్థాల తొలగింపు చేపట్టామని, అక్టోబర్ 2 నాటికి లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.
లెగసీ వేస్ట్ తొలగింపు మాత్రమే శాశ్వత పరిష్కారం కాదని, భవిష్యత్తులో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే చెత్తను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి చెప్పారు. అందుకే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు, విశాఖపట్నంలో ఇప్పటికే రెండు ప్లాంట్లు పనిచేస్తున్నాయని, కాకినాడ, కడప, కర్నూలు, తిరుపతి, విజయవాడ, నెల్లూరులో ప్లాంట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. భీమవరం ప్రాంతంలో మరో ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశించారని, దీంతో మొత్తం 9 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని వివరించారు.
ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో రోజువారీగా ఉత్పత్తి అయ్యే చెత్తను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసి విద్యుత్‌గా మార్చే అవకాశం ఉంటుందని, ఇకపై చెత్త కుప్పలు, కొండలు ఏర్పడే పరిస్థితి ఉండదని మంత్రి తెలిపారు. ఒక్కో ప్లాంట్‌కు సుమారు రూ.400 కోట్ల వరకు వ్యయం అవుతుందని, పీపీపీ విధానంలో ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పారు.
నెల్లూరు దొంతాలి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను జిందాల్ సంస్థ ఏర్పాటు చేస్తోందని మంత్రి తెలిపారు. సుమారు ఒకటిన్నర సంవత్సరంలో పనులు పూర్తి చేయాలని కోరామని, అవసరమైన పరికరాలు, బాయిలర్లకు సంబంధించిన ఆర్డర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు.
వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు అందుబాటులోకి వచ్చేలోగా రోజువారీ చెత్తను ప్రాసెస్ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 106 వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లను మంజూరు చేసి పనులు చేపట్టామని, అక్టోబర్ చివరి నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. తద్వారా ఏ రోజు వచ్చే చెత్తను అదే రోజు ప్రాసెస్ చేసే విధానం అందుబాటులోకి వస్తుందన్నారు.
డంపింగ్ యార్డుల్లో మంటలు, పొగలు రావడానికి చెత్త కుళ్లిపోయే క్రమంలో ఉత్పత్తయ్యే వాయువులు కారణమవుతాయని మంత్రి వివరించారు. డంపింగ్ యార్డులను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తాను రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలను పర్యటించిన ప్రతిసారీ లెగసీ వేస్ట్ పరిస్థితిని పరిశీలిస్తున్నానని చెప్పారు.
చెట్ల పెంపకానికి మున్సిపల్ నిధులను వినియోగించలేదని, సీఎస్ఆర్ నిధులతో చెట్లను పెంచుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలల్లో కూడా పచ్చదనం పెంపునకు చర్యలు చేపడతామని తెలిపారు.
తనకు వ్యక్తిగతంగా సంపాదన కంటే ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని మంత్రి నారాయణ అన్నారు. పేదరికం నుంచి వచ్చిన వ్యక్తిగా పేద ప్రజలకు, వారి పిల్లల భవిష్యత్తుకు సహకరించడమే తన లక్ష్యమని చెప్పారు. కొందరు ప్రతిపక్ష నేతలు ఉద్దేశపూర్వకంగా స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని నారాయణ అన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని... అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు కూడా సహకరిస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న భగత్ సింగ్ కాలనీ, సర్వేపల్లి కాలువ కట్ట నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇప్పించామని మంత్రి గుర్తు చేశారు.
మంత్రి వెంట డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ నందన్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు ఉన్నారు.

# ఇదిగో తెలుగు అనువాదం:

**ఆసియా క్రీడల్లో రజత పతకం సాధించిన షూటర్లు సోనమ్ ఉత్తమ్ మస్కర్, ఎలవెనిల్ వాలరివన్, విదర్శ కె. వినోద్‌లకు ప్రధాని అభినందనలు**



**ట్రైనెట్ న్యూస్, 20 సెప్టెంబర్ 2026, ఢిల్లీ**
ఆసియా క్రీడలు--2026లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రజత పతకం సాధించిన సోనమ్ ఉత్తమ్ మస్కర్, ఎలవెనిల్ వాలరివన్, విదర్శ కె. వినోద్లను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. వారి విజయం రాబోయే రోజుల్లో అనేక మంది క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ:"కఠోర శ్రమ, జట్టు సమన్వయం అద్భుతమైన ఫలితాన్ని అందించాయి!ఆసియా క్రీడలు--2026లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రజత పతకం సాధించిన సోనమ్ ఉత్తమ్ మస్కర్, ఎలవెనిల్ వాలరివన్, విదర్శ కె. వినోద్‌లను చూసి గర్వంగా ఉంది." అని పేర్కొన్నారు.

# గణేష్ నవరాత్రులలో భాగంగా 7 వ రోజు





**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20.**
గణేష్ నవరాత్రులలో భాగంగా 7 వ రోజు ఆదివారం కూడా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**బన్సీలాల్ పేట లో..**
బన్సీలాల్ పేట డివిజన్ లోని ముస్లీం వక్ఫ్ బోర్డ్, జయ ప్రకాష్ నగర్, గండెమ్మ టెంపుల్, వడ్డెర బస్తీ, రామస్వామి కాంపౌండ్, బర్కల్ బస్తీ, గాంధీ నగర్, జజ నగర్, అరుణ్ జ్యోతి కాలనీ, భోలక్ పూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణ నాధులను ద్విచక్ర వాహనంపై తిరుగుతూ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్, వెంకటరమణ, కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, వినోద్, కొత్తూరు వెంకట్, శాంతి కుమార్, గజ్జెల శ్రీనివాస్, లంక రాజు, అబ్బాస్, భరత్, జ్ఞాని, అశోక్ తదితరులు ఉన్నారు.

**సనత్ నగర్ డివిజన్ లో...**
సనత్ నగర్ డివిజన్ లోని లోదా అపార్ట్మెంట్, సుందర్ నగర్ కమిటీ హాల్, ఉదయ్ నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణ నాధులను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, పురుషోత్తం, సమి ఉల్లా తదితరులు ఉన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ను కలిసిన డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 20 :**
ప్రముఖ రచయిత, మేధావి డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు తన రచనలను వారికి అందజేశారు. ఆయన రచనలను స్వీకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ఆయనను అభినందిస్తూ ఆశీస్సులు అందజేసినట్లు ప్రముఖ రచయిత్రి శశిబాల తెలిపారు. దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్న ప్రముఖులను కలుసుకుని తన రచనలను వారికి అందించడం డాక్టర్ కృష్ణమోహన్ రావుకు లభించిన అరుదైన అవకాశమని ఆమె పేర్కొన్నారు. ఆయన అకుంఠిత దీక్ష, ప్రజ్ఞాపాటవం, మేధస్సు, భాషా--భావ వ్యక్తీకరణపై ఉన్న పట్టు వల్లే ఇటువంటి ప్రత్యేక అవకాశాలు లభిస్తున్నాయని ప్రశంసించారు. డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు ప్రముఖ రచయిత్రి శశిబాల అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.





తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 21,2026



# వైసీపీ నేతలవి చెత్త ఆరోపణలు-మంత్రి నారాయణ.

- వాళ్ళు చదుకున్న అజ్ఞానులు
- చెత్త కుప్పలో మంటలు ఎందుకు వస్తాయో తెలుసుకుని మాట్లాడాలి
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే రాద్ధాంతం-
- మంత్రి నారాయణ.

వైసీపీ నేతలు చేస్తున్నవి చెత్త ఆరోపణలని మంత్రి నారాయణ మండిపడ్డారు. చెత్తను కాలుస్తున్నారంటూ అవివేకంగా మాట్లాడుతున్నారని, డంపింగ్ యార్డుల్లో చెత్త కుళ్లే సమయంలో బయోగ్యాస్, అందులోని మిథేన్ కారణంగా మంటలు చెలరేగుతాయని తెలిపారు. మంటలు ఎందుకు వస్తాయో తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు.నెల్లూరు సిటీ లో పర్యటించిన మంత్రి



మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే వైఎస్ఆర్సీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. తనపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు.డబ్బే కావాలనుకుంటే నారాయణ విద్యాసంస్థలను చూసుకుంటే చాలన్నారు.2019లో రూ.2,500 కోట్లుగా ఉన్న టర్నోవర్‌ను 2024 నాటికి రూ.6,500 కోట్లకు పెంచి తన పిల్లలకు అప్పగించానని చెప్పారు..
పేదరికం నుంచి వచ్చిన తనకు పేదల కష్టాలు తెలుసని, ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.
పేద పిల్లలకు విద్యను ఆస్తిగా అందించాలనే లక్ష్యంతో నెల్లూరు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నానన్నారు. భగత్‌సింగ్ కాలనీ, సర్వేపల్లి కాలువకట్ట వాసులకు శాశ్వత పట్టాలు వచ్చేలా చేసినా ఓర్వలేకున్నారని మండిపడ్డారు.
ప్రజలకు అన్నీ తెలుసని,
ఎవరు ఏం చేస్తున్నారో గమనిస్తున్నారన్నారు.ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే ప్రజల ఛీత్కారానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# మంత్రిపై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదు-గిరిధర్ రెడ్డి.

- ఎంఎల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి స్వీట్ వార్నింగ్



పేదల కోసం పనిచేస్తున్న మంత్రి నారాయణపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన ఆరోపణలకు ఆయన ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి,అవాకులు, చెవాకులు పేలడం మానకపోతే ప్రజలే బుద్ధి చెబుతారంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.వైఎస్ఆర్సీపీ లో తన పదవిని కాపాడుకునేందుకే చంద్రశేఖర్‌రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.చెత్తపై పన్ను వసూలు చేసిన ఘనత వైసీపీదేనన్నారు.ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆరోపించారు.మంత్రి నారాయణ వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతుంటే ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని అన్నారు.వైసీపీ హయాంలో ప్రతీ పనికి 50 శాతం కమీషన్లు తీసుకునేవారని,అదే విధానం ఇప్పుడు కూడా ఉంటుందని అనుకోవడం పొరపాటని గిరిధర్‌రెడ్డి అన్నారు.
మంత్రి నారాయణపై ఆరోపణలు చేసే ముందు అవి ప్రజలు నమ్ముతారా లేదా అన్నది ఆలోచించుకోవాలని సూచించారు. నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు మానుకుని వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎవరి పనితీరును ఎలా అంచనా వేస్తారో ఫలితాల్లో తెలుస్తుందని అన్నారు.

# వశిష్ట వారధి నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

**ఉభయగోదావరి జిల్లాలను వశిష్ట వారధితో అనుసంధానం చేసే ప్రక్రియ కొద్ది నెలల్లో ప్రారంభం**
**వంతెన నిర్మాణానికి టెండర్ ఖరారు కావడం తో తీర ప్రాంత ప్రజల్లో ఆనందం**




నరసాపురం-సఖినేటిపల్లి రేవుల మధ్య వారధి నిర్మించాలని చేపట్టిన భూసేకరణ పూర్తవడంతో ప్రతిపాదనకే ఓకే చెప్పిన కేంద్రం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలోని రాజుల్లంక, రామేశ్వరం వద్ద గోదావరిపై ప్రతిపాదించిన వారధికి పూర్తయిన టెండర్ల ప్రక్రియ రూ 580 కోట్ల అంచనా లతో నేషనల్ హైవే ఇచ్చిన టెండర్ నోటిఫి కేషన్లో టెండర్ లు వేసిన నలుగురు కాంట్రాక్టర్ లు వంతెన నిర్మాణంలో భాగంగా నరసాపురం మండలం సీతారాంపురం నుంచి నుంచి వైఎస్ పాలెం, లక్ష్మణేశ్వరం, రాజుల్లంక, కోనసీమ రామేశ్వరం, గుడిమెల్లలంక వరకు 21 కిలోమీటర్ల మేర నిర్మించనున్న 216 బైపాస్ జాతీయ రహదారి ఇప్పటికే రెండు జిల్లాల్లో ఈ రహదారికి సంబంధించి భూసేకరణ పూర్తయ్యి, రైతులకు పరిహారం చెల్లింపు.

# 25వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఘనంగా జరిగిన అన్నదాన కార్యక్రమం



మాచర్ల పట్టణంలోని 25వ వార్డులో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి వారి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వినాయకుని ఆశీస్సులతో మాచర్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని యాగంటి మల్లిఖార్జునరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశ్వర రావు(వీరు) తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కొత్తపల్లిలో ఘనంగా వినాయకుడి ఊరేగింపు

- సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభం





ఒంటిమిట్టమండల పరిధిలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వినాయకుడి ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సీఐ వెంకటేశ్వర్లును శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన వినాయకుడిని కదిలించి ఊరేగింపును ప్రారంభించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.
వినాయకుడి ఊరేగింపు సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. కోలాటం, ఊరేగింపు అందరిని ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, తమ్మిశెట్టి అయ వారయ్య, తమ్మిశెట్టి మధుసూదన్, రాజేశ్వర్, తమ్మిశెట్టి శివ, బి. శ్రీనివాసులు, బత్తల సురేష్, శ్రీకాంత్, మునయ్య, జగన్, చలం, వర్ధన్ రెడ్డి, అయ్యా సుబ్బు, హరి, సుబ్బయ్య, వెంకటేష్, హరి, బి. బాబు, వెంకటేష్, రవి, కాంతయ్య, అంజయ్య, చరణ్ రాయుడు, తమ్మిశెట్టి బాబు, చైతన్య, వంశీ, నవీన్, శీను, శివ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారంపూడి గాంధీ బొమ్మ సెంటర్ లడ్డు పాట 1,81, 116/-రూపాయలు

**కైవసం చేసుకున్న కొలిశెట్టి వెంకటేశ్వర్లు మిత్ర బృందం**



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో గల 50వ గోల్డెన్ జూబ్లీ శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం వారి పర్యవేక్షణలో లడ్డు వేలం పాట నిర్వహించగా 1,81, 116 :00( ఒక లక్ష ఎనభై ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) లడ్డు పాటలో కైవసం చేసుకున్న వారు కొలిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నాటి ప్రకాష్, నాదెండ్ల శ్రీనివాసరావు, కర్నాటి మహేష్, సూరే రాఘవ వీరు కలిసి లడ్డును కైవసం చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నల్లజర్లలో మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



నల్లజర్లలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదివారం ప్రారంభించారు.ఏలూరుకు చెందిన ఆయుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, స్థానిక వేణుగోపాల స్వామి కళ్యాణ మండపం సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇటువంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిబిరాన్ని నిర్వహించిన ఆయుష్ హాస్పిటల్ యాజమాన్యానికి, సహకరించిన కళ్యాణ మండపం నిర్వాహకులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

# నేడు శ్రీ లక్ష్మి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




మాచర్ల పట్టణంలోని పదో వార్డు పాత రైలు కట్ట చివర (తేరాల మైన్స్ చివర) నందు ఈ లక్ష్మీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందాలని పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష తెలియజేశారు.

# ట్రాన్స్‌ఫార్మర్ చోరీకి యత్నం

**-- విద్యుత్ షాక్‌తో ఇద్దరి మృతి..!!**



నెల్లూరు జిల్లా గూడూరు మండలం పరిధిలో ని రామలింగాపురం గ్రామంలో అర్ధరాత్రి విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చోరీ చేసేందుకు వచ్చినట్లు అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఇద్దరూ స్కూటీపై వచ్చి ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో చోరీకి యత్నించిన అనంతరం,మృతదేహాలను సమీపంలోని చెట్లలో దాచి ఉంచినట్లు సమాచారం. ఘటనా స్థలంలో లభించిన స్కూటీ నంబర్‌ను పరిశీలించగా, అది ఓజిలి మండలం సగుటూరు గ్రామానికి చెందిన ఓ మహిళ పేరుతో నమోదై ఉన్నట్లు గుర్తించారు.
సమాచారం అందుకున్న గూడూరు రూరల్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మృతులు ఎవరు? ఏ ప్రాంతానికి చెందినవారు? చోరీకి యత్నించారా? అసలు ఘటన ఎలా జరిగింది? అనే పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- రెస్ట్ హౌస్ రోడ్డులో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దైవారాధన మించి భక్తిభావం మరొకటి లేదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని రామాలయం వద్ద శ్రీవరసిద్ధి వినాయక చవితి 4వ వార్షిక మహోత్సవంలో భాగంగా రాక్ స్టార్ యూత్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మహా నివేదనకు హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, బీజేపీ పట్టణ పడమర విభాగం అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద్ రావు, రాక్ స్టార్ యూత్ సభ్యులు కొక్కిరి వంశీ, విజ్జురోతి నవీన్, కాసరపు సురేష్, అడపా లోకేష్, బొబ్బిలి ధనుష్, యిరసాల బ్రదర్స్, హితేష్, సాయి, రామ్ ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయకుని సన్నిధిలో కూచిపూడి నృత్య వైభవం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
బోధన్ నియోజకవర్గంలో బోధన్ పట్టణ ప్రాంతంలోని బోసి గ్రామంలో భక్తులను అలరించిన శ్రీ నాట్య తరంగిణి విద్యార్థుల నృత్య ప్రదర్శనతానూర్ మండలం, బోసి: నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి గ్రామంలో కొలువైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సాయి నాట్య తరంగిణి, బోధన్‌కు చెందిన కూచిపూడి నృత్య విద్యార్థులు భక్తి భావంతో అద్భుతమైన నృత్య ప్రదర్శన ఇచ్చి భక్తులను ఆకట్టుకున్నారు.



కూచిపూడి నృత్య గురువు కర్ణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాహారా, శ్రీ హన్సి, రుద్రాక్షి, బ్రహ్మిణి, దీక్షిత, ప్రవళిక, విహాల్య తదితర విద్యార్థులు పాల్గొని తమ నృత్య ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ వేషధారణ, హావభావాలు, అభినయం, నృత్య కదలికలతో విద్యార్థులు అందరినీ అలరించారు.

వినాయకుని సన్నిధిలో భక్తి, కళ, సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చాలామంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల నృత్య ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించి అభినందించారు. సాయి శ్యామల కు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది భాస్కర్ కు కూడా ఘనంగా సన్మానం నిర్వహించినారు

'ఒకే ఊరు.. ఒకే గణపతి' ప్రత్యేక సంప్రదాయం

బోసి గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి ప్రత్యేకమైన చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. 1963 నుంచి గ్రామంలో 'ఒకే ఊరు--ఒకే గణపతి' అనే సంప్రదాయంకొనసాగుతున్నట్లు స్థానిక వివరాలు తెలియజేస్తున్నాయి. ప్రతి సంవత్సరం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తూ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

ఈ పవిత్ర వాతావరణంలో సాయి నాట్య తరంగిణి విద్యార్థులు అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు కళా సౌందర్యాన్ని అందించింది. ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు విద్యార్థులను, నృత్య గురువు కర్ణం శ్రీనివాస్‌ను అభినందించారు.

# రైతులకు కరెంటు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
నడిగూడెం రాష్ట్రంలో పాలన చేతగాక, సంక్షేమం అందించలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కరెంటు కోతలకు నిరసనగా రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. కనీసం వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేని దుస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. అధికారులను నామమాత్రం చేసి, ప్రభుత్వం మీద ఉన్న నెపాన్ని క్షేత్ర స్థాయి ఉద్యోగుల మీదకు నెడుతూ రేవంత్ రెడ్డి చోద్యం



చూస్తున్నారనిఆరోపించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న అధికారులకు రైతుల పట్ల మానవత్వం ఉందని, వారు సహాయం చేద్దామనుకున్నా పైనుంచి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన స్పష్టం చేశారు. బోర్లు, బావుల కింద వేసుకున్న పంటలు నాణ్యమైన విద్యుత్ లేక కళ్ల ముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కన్నీరు పెడుతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టి 22-ఏ పేరుతో వ్యవసాయ రంగాన్ని రియల్ ఎస్టేట్ రంగంగా మార్చే దిశలో రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.వెంటనే నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోకపోతే జాతీయ రహదారులను స్తంభింపజేస్తామని, సబ్ స్టేషన్లను ముట్టడిస్తామని మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్నిహెచ్చరించారు. ప్రతిపక్షంగా తాము ముల్లు కర్ర పెట్టి పొడిస్తే తప్ప ఈ ప్రభుత్వం మేల్కొనేలా లేదని అన్నారు. రైతులను ఆదుకోవడమే తమ ఏకైక లక్ష్యమని, అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని తేల్చి చెప్పారు.

# తానంచర్ల ఆనకట్ట నిర్మాణం పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలి - సీపీఎం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
మరిపెడ మండలంలోని తానంచర్ల ఆనకట్ట నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య, మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆనకట్టను సందర్శించి స్థానిక రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 2024లో కురిసిన భారీ వర్షాలకు ఆనకట్ట తెగిపోయినప్పటి నుంచి రైతులు నీరు లేక పంటలు పండక, భూగర్భ జలాలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కుడి, ఎడమ కాలువలు చెట్లు మొలిచి



పాడైపోవడంతో పాలేరు వాగుపై ఉన్న ఆనకట్టలో నీరు నిలవక నేరుగా కృష్ణా నదిలో కలుస్తోందని తెలిపారు. ఆనకట్ట పనులు పూర్తి చేస్తే కుడి, ఎడమ కాలువల ద్వారా 20 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు మరో 5 వేల ఎకరాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. 16 ఏళ్ల క్రితమే రూ. 20 కోట్ల నిధులు మంజూరు చేసి భూసేకరణ నష్టపరిహారం చెల్లించినా, అధికారులుపట్టించుకోకపోవడంతో రైతాంగం అవస్థలు పడుతోందని, ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి కరువు ఛాయలు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆనకట్ట పనులు చేపట్టకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాణాల రాజన్న, తాటికొండ అనంతచారి, అల్లి శ్రీనివాసరెడ్డి, షేక్ షరీఫ్, బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ కేబుల్స్ చోరీతో రైతుల్లో ఆందోళన



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
చిలుకూరు మండలం నారాయణపురం గ్రామంలో విద్యుత్ మోటార్ల కేబుల్స్‌ను గుర్తుతెలియని దుండగులు కత్తిరించి ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. సుమారు పది మంది రైతులకు చెందిన వ్యవసాయ మోటార్ కేబుల్స్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు.

ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు మోటార్ల వద్ద కేబుల్స్ కనిపించకపోవడంతో విషయాన్ని గుర్తించి ఆందోళనకు గురయ్యారు. కేబుల్స్ చోరీ కావడంతో మోటార్లు పనిచేయక పంటలకు నీరందించేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు నష్టం కలిగించిన దుండగులను గుర్తించి, కేబుల్స్‌ను స్వాధీనం చేసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుంది - ఎమ్మెల్యే గోరంట్ల



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ధవళేశ్వరం గ్రామం ఎంప్లాయిస్ కాలనీలో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తోందని, శానిటేషన్, రహదారులు, డ్రైన్లు, మార్కెట్ వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్షేత్రస్థాయిలో అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి శుద్ధి చేసిన గోదావరి నీటిని అందించేందుకు ప్రణాళిక చేస్తున్నామని, త్వరలోనే అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాల పురస్కరించుకుని ఎంప్లాయిస్ కాలనీలో జరిగిన అన్న సమారాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందూరి అప్పారావు, తలారి మూర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు షేక్.మొహమ్మద్ హనీప్ కుమారుడి వివాహ వేడుకలో ప్రముఖులు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
-పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామ షేక్.ముర్తుజావలి కుమార్తె, షేక్.మొహమ్మద్ హనీఫ్ కుమారుడు షేక్.అబ్దుల్ రజాక్ ల వివాహ వేడుకలో తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాషా, మండల కో ఆప్షన్



నెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, వైఎస్ఆర్సిపి ఆర్టిఐ మండల అధ్యక్షుడు శెట్టి శివలింగం, మాలిక్, హుస్సేన్ బాషా, టిడిపి నాయకులుముడియాల.సుబ్బారెడ్డి, ప్రింట్ మీడియా ప్రతినిధులుషేక్.మొహమ్మద్ రఫీ, ఎస్.షర్ఫుద్దీన్ అలి, భావన వినోద్ కుమార్, తదితర ప్రముఖులు పాల్గొని, నూతన వధూవరులకు షాదీ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసి,ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుభాన్ మౌలానా,నబి రసూల్, మాసూం వలి, షేక్.దస్తగిరి,షేక్.అల్లాబకాష్, షేక్.రహంతుల్లా, షేక్.ఇస్మాయిల్, మా భాష, ఉస్మాన్, హిదాయతుల్లా, అహ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా, కుటుంబ సభ్యులు షేక్. మెహరున్ బి, ముజాహిద్, సమీర్, సుహానా, తదితరులు పాల్గొన్నారు

# ఊటుపల్లిలో బైపాస్ సీసీ రోడ్డు నిర్మించాలి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
బోధన్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో జయసుధ ఇంటి నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మిస్తే గ్రామానికి మరో ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులోకి వస్తుందని, గ్రామంలో ఏదైనా కార్యక్రమం లేదా ఇతర కారణాలతో ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినప్పుడు బైపాస్ మార్గంగాఉపయోగపడుతుందని పేర్కొన్నారు.




ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసినట్లు గ్రామ మాజీ గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యుడు సంతోష్ కుమార్ తెలిపారు. గతంలో ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి కొన్ని వివాదాలు, సున్నితమైన అంశాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ ఖాతాలో అందుబాటులో ఉన్న రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్.ఎఫ్.సి) నిధులను వినియోగించి రహదారిని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# యూపీఐ చెల్లింపులపై చార్జీలను రద్దు చేయాలి - సీపీఐ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
కొరివి: యూపీఐ చెల్లింపులపై చార్జీలు వేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తురక రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.



నగదు రహిత ఆర్థిక వ్యవస్థ పేరుతో యూపీఐకి అలవాటు చేసి, ఇప్పుడు వినియోగదారులపై 0.4% చార్జీలు వసూలు చేయడం పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపడమేనని విమర్శించారు. వ్యాపారులపై వేసే ఎండీఆర్ చార్జీలు చివరికి వినియోగదారులపైనే పడతాయని, ఇది మోసపూరిత విధానమని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహా అన్నప్రసాద వితరణ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
చిన్నగూడూరు మండల కేంద్రంలోని బోయిని బజార్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు,





స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిన్నగూడూరు ఎస్ఐ కుశకుమార్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అంతేకాకుండా భక్తులతో కలిసి వరుసలో నిలబడి అన్నప్రసాదాన్ని స్వీకరించడం ప్రత్యేకంగా నిలిచింది.ఎస్ఐ కుశకుమార్‌కు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బోయిని పెద్ద యాకన్న, మంచాల గౌరీశంకర్, బొల్లం రాము, బోయిని చిన్న యాకన్న, మాచర్ల దేవేందర్ తదితరులు, అధికారులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుడి సన్నిధిలో మహా అన్నప్రసాదం!

## సర్పంచ్ దండు ప్రవీణ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
కారేపల్లి వినాయక చవితి పర్వదినాన్నిపురస్కరించుకొని అప్పాయిగూడెం గ్రామంలోని గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూసుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతోజరుపుకోవాలని కోరారు.అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తి, సేవాభావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను పలువురు అభినందించారు.



# విశ్వకర్మ జయంతికి క్రీడా కిరీటం!

## పాట్ మార్కెట్‌లో బెంగాలీ కార్మికుల క్రికెట్ జోష్.. రాక్ స్టార్‌పై రాయల్ స్టార్ ఘన విజయం!

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లో పనిచేస్తున్న బెంగాలీ కార్మికుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఏకే టోర్నమెంట్ ఆధ్వర్యంలో అన్సర్ అలీ మాలిక్ నేతృత్వంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పలు జట్లు పోటాపోటీగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నాయి.

### ముఖ్య అతిథులుగా 95 న్యూస్ ప్రతినిధులు

ఈ కార్యక్రమానికి 95 న్యూస్ ఛానల్ చైర్మన్ ఎస్కే సిరాజుల్ గారు, 95 న్యూస్ బ్యూరో హెడ్ ఖమ్మం పార్టీ సాయి చంద్ర గౌడ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులను అభినందించారు. టోర్నమెంట్‌ను వీక్షిస్తూ



క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమిష్టి భావనను అలవర్చుకోవాలని సూచించారు.

### రాక్ స్టార్ -- రాయల్ స్టార్ మధ్య హోరాహోరీ పోరు

టోర్నమెంట్‌లో భాగంగా రాక్ స్టార్, రాయల్ స్టార్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఇరు జట్ల క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీగా పోరాడటంతో మ్యాచ్‌ను తిలకించిన అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. చివరకు రాయల్ స్టార్ జట్టు విజయం సాధించడంతో క్రీడాకారులు, అభిమానులు, నిర్వాహకుల్లో సంబరాలు నెలకొన్నాయి.

### యువతలో క్రీడా స్ఫూర్తి పెంపే లక్ష్యం

ప్రతి సంవత్సరం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అన్సర్ అలీ మాలిక్‌కు టీం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా అన్సర్ అలీ మాలిక్ మాట్లాడుతూ.. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఏకే టోర్నమెంట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.
విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌తో పాట్ మార్కెట్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. క్రీడాకారులు, నిర్వాహకులు, అభిమానుల సందడితో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపాలి

## నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిరక్షణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
## అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల దురాక్రమణలపై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) కమిషనర్లకు ఫిర్యాదు సమర్పించి, ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరం మరియు పరిసర ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం, ప్రభుత్వ భూములను ఆక్రమించడం, నాలాల సహజ ప్రవాహానికి ఆటంకం కలిగించడం, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు చేపట్టడం వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు, మీడియా కథనాలు, సామాజిక సంస్థల ద్వారా వినతులు వస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో సంబంధిత అధికారులు సమర్థవంతంగా స్పందించకపోవడం వల్ల ఆక్రమణలు మరింత విస్తరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు.

### ప్రజా ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం తగదు

ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు ప్రజల ఉమ్మడి ఆస్తులని, వాటిని పరిరక్షించడం ప్రభుత్వ శాఖల బాధ్యత అని ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు.
అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోకపోతే భవిష్యత్తులో వరద ముప్పు, ట్రాఫిక్



సమస్యలు, నీటి పారుదల వ్యవస్థకు అంతరాయం, పర్యావరణ నష్టం, ప్రజల ఆస్తులకు నష్టం వంటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు.
అక్రమ నిర్మాణాలకు మౌలిక సదుపాయాలు కల్పించవద్దు
నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు సంబంధించి చట్టపరమైన పరిశీలన పూర్తయ్యే వరకు, వర్తించే నిబంధనల ప్రకారం విద్యుత్, తాగునీరు, మురుగునీటి కనెక్షన్లు, వాణిజ్య అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు (ూజ) తదితర పౌర సేవల విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
అదేవిధంగా ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లేదా ఇతర వివాదాస్పద భూములకు సంబంధించిన అక్రమ కట్టడాల విషయంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని డిమాండ్
హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు చేపట్టాలని ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ కోరారు.

### ఆయన ప్రధానంగా కోరిన చర్యలు:

1. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి.
2. ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో జరిగిన ఆక్రమణలను గుర్తించి, చట్టప్రకారం తొలగించాలి.
3. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులు, సంస్థలు, బిల్డర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
4. విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలిన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.
5. ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలి.
6. ఆక్రమణలపై అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి.
7. అక్రమ నిర్మాణాల విషయంలో చట్టం, నిబంధనలకు అనుగుణంగా విద్యుత్, నీరు, మురుగునీటి కనెక్షన్లు, వాణిజ్య అనుమతులు, ూజ తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలి.
8. ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖలు చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలి.

### స్పందన లేకుంటే న్యాయపోరాటం

ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (ూxూ) దాఖలు చేయడంతో పాటు, చట్టపరంగా అందుబాటులో ఉన్న ఇతర మార్గాలను కూడా అనుసరించాల్సి వస్తుందని ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ స్పష్టం చేశారు.
ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులు, నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాలను భవిష్యత్ తరాలకు పరిరక్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.
ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. -- ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ
వ్యవస్థాపక అధ్యక్షులు
దళిత చైతన్య సంఘం, తెలంగాణ

# భక్తుల ఆకలి తీర్చడమే నిజమైన ఆధ్యాత్మికత..

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
షాద్ నగర్ టౌన్ షాద్ నగర్ పట్టణంలోని డ్రీమ్ ల్యాండ్,ఏ బి విల్లాస్,జి హెచ్ ఆర్,టీచర్స్,విజయ్ నగర్,భగత్ సింగ్, రతన్,గంజి,గాంధీ నగర్ తదితర కాలనీలలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశ్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,దైవచింతనతో పాటు తోటి వారికి సాయం చేయడం,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారానే భగవంతుని అనుగ్రహం లభిస్తుందని అన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడమే కాకుండా,ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అందే బాబయ్య, కౌన్సిలర్ల నడికూడ అనిత



రఘునాథ్ యాదవ్,లక్ష్మి ప్రసన్నవేణు గోపాల్,బీఎస్ సుధీర్,గౌస్ జానీ,ఎస్పి శివ,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య,నందకిషోర్,ఈశ్వర్ రాజు,చింటూ ప్రతాప్ రెడ్డి,చెట్ల నర్సిమ,సీనియర్ నాయకులు రాయికల్ వెంకట్ రెడ్డి,ఆలుగడ్డ ప్రవీణ్,మాజీ ఎంపిటిసి అశోక్



రెడ్డి,పాత్రికేయులు వేణు, నాయకులు,శ్రీకాంత్ గౌడ్,చక్రం రెడ్డి, దినేష్ సాగర్,మహేశ్వర్,నడికూడ సంతోష్ యాదవ్,శ్రీశైలం గౌడ్ (లడ్డు )మేకల వెంకటేష్ యాదవ్,అభిలాష్, ప్రవీణ్,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# ఆద్య సీడ్స్ స్వాతి హైబ్రిడ్ పత్తి క్షేత్ర ప్రదర్శన ఘనంగా నిర్వహణ - 300 మంది రైతుల భాగస్వామ్యం

## కుంటాల, నిర్మల్ జిల్లా

నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని రైతు బి. రాములు గారి వ్యవసాయ క్షేత్రంలో ఆద్య సీడ్ కంపెనీ ఆధ్వర్యంలో స్వాతి హైబ్రిడ్ పత్తి రకంపై రైతు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుంటాల, మేడంపూర్, సూర్యాపూర్, కుంటాల తండా, పెంచికల్ పహాడ్, వెంకూర్, ధనెళ్ళి తదితర 8 గ్రామాల నుండి సుమారు 300 మంది రైతులు, 6 గురు ఎరువుల దుకాణాల యజమానులు హాజరయ్యారు. క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న రైతులు స్వాతి హైబ్రిడ్ పంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కలు ఎత్తుగా పెరగడం, కాయలు అధికంగా రావడం, రోగాలను తట్టుకునే శక్తి అధికంగా ఉండడం వల్ల పంట ఆరోగ్యంగా ఉందని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కంపెనీ




రీజినల్ మేనేజర్ ఏ. ప్రదీప్ కుమార్, జిల్లా ప్రతినిధి విశ్వంభర్, ఆదిలాబాద్ ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొని రైతులకు స్వాతి హైబ్రిడ్ సాగు మెళకువలను, సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి అప్పని ప్రభు కుమార్ మాట్లాడుతూ...లి “స్వాతి హైబ్రిడ్



అనేది ఎలాంటి నేలలకైనా, ఎలాంటి వాతావరణ పరిస్థితులకైనా తట్టుకునే శక్తి కలిగిన హైబ్రిడ్. దీనికి రోగనిరోధక శక్తి ఎక్కువ, విత్తనం వేసిన తర్వాత మొలక శాతం (+వతీఎఱఅఛ్అశీఅ ౯వతీఎవఅ్ఎస్త్రవ) అధికంగా వస్తుంది. ఒక్కొక్క కాయకి 5 దూది పాయలు, ఒక్కో పాయకి 9 గింజల చొప్పున ఒక కాయకి 45 గింజలు

# మిర్జాలగూడలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
మల్కాజిగిరి పరిధిలోని మిర్జాలగూడ, జై గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో జంగాల శ్రీరామ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సంతోష్ యాదవ్, అఖిల్ యాదవ్, రోహిత్ యాదవ్, ధనరాజ్ యాదవ్‌లతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మిర్జాలగూడలో కొలువైన గణనాథుడు అత్యంత పవిత్రమైనవాడని, స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి కోరుకున్న కోరికలు నెరవేరుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం భక్తులకు ఘనంగా అన్నదానం నిర్వహించారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

## ఎన్నికల హామీలను అమలు చేయాలి -- సామ అంజిరెడ్డి డిమాండ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, నెలకు రూ.25 వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు.
ఈ నెల 25వ తేదీ నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. నాటి ఉద్యమకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో తెలంగాణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి పెరుమాళ్ల రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పోలు సోమయ్య, కొట్టె నాగేశ్వరరావు,ఫాహీం, దినసరుపు.తరుణ్ రెడ్డి , కూరపాటి వీర్రాజు,ఏరుకొండ మురళి, దాగం. శ్రీనివాసరావు, పందింళ్లపల్లి వెంకటేశ్వర్లు, రమణ , రఘు , జయమ్మ పొడియం.నర్సింమూర్తి,దినసరుపు. జయరాం రెడ్డి,సంకపాప.వెంకట ప్రభాకర్ రావు,పటెల్. వెంకటేశ్వరరావు యస్. కే షాజహాన్, ఇసంపల్లి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో అరుదైన దృశ్యం!

## ఒకే వేదికపై నవీన్ కుమార్ రెడ్డి. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:**





షాద్ నగర్ లో వినాయక చవితి వేడుకలు కళకళలాడాయి. మహర్షి సేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజలు అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి .పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేర్వేరు పార్టీలకు చెందిన ఇద్దరు అగ్ర నేతలు ఒకే సమయంలో ఒకే వేదికపైకి రావడంతో మండపంలో ఒక్కసారిగా సందడి నెలకొంది.
మహర్షి సేన యూత్ సభ్యులు ఇరువురికి ఘన స్వాగతం పలికారు.

### కలిసి పూజ.. కలిసి హారతి..

గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇద్దరు నేతలు కలిసి హారతి ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఒకే గొడుగు కింద వారు గణపతికి హారతి ఇవ్వడం అక్కడున్న భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరూ ఆత్మీయంగా పలకరించుకోవడం జరిగింది

### అన్నదానంలో యూత్ సందడి..

పూజల అనంతరం మహర్షి సేన యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యువత క్రమపద్ధతిలో అన్నప్రసాద వితరణ చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులతో సహా వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
యువత సమిష్టి కృషితో ఇద్దరు ప్రముఖ నేతల హాజరుతో మహర్షి సేన యూత్ వినాయక వేడుకలు షాద్ నగర్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి.

త్రినేట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం సెప్టెంబర్ 21,2026

www.trinetnews.com

# గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇల్లూ ఆనంద నిలయంగా మారాలి..

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి .. మొగిలిగిద్ద,కందివనం.అయ్యవారిపల్లిలో వినాయక మండపాల సందర్శన అన్నదాన,పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
షాద్ నగర్ వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా...ఫరుక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద,కందివనం,అయ్యవారిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇల్లూ ఆనంద నిలయంగా మారి అందరికీ శుభాలు కలగాలని,గణనాథుడు సకల శుభాలను అందించి



అన్నివేళలా అందరికీ శుభాలను కలుగజేయాలని,ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఈ నవరాత్రుల పూజలు ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మండపాల వద్దకు చేరుకోవడంతో నిర్వాహకులు,భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ గౌస్ జానీ,మొగిలిగిద్ద సర్పంచ్ బుగ్గ క్రిష్ణ,కందినం సర్పంచ్ అమృ నాయక్ నాయక్,మాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి రమేష్,అయోధ్యపూర్ మాజీ సర్పంచ్ గోపాల్



నాయక్,మొగిలిగిద్ద ఉపసర్పంచ్ రాము,కందివనం ఉపసర్పంచ్ యాదగిరి,చించోడ్ కంటెస్టెడ్ సర్పంచ్ బాల్ రాజ్,నాయకులు శంకరయ్య గౌడ్,శివ,అన్వారీ రాజు,బాల్ రాజ్,వెంకట్ రెడ్డి,డాక్టర్ అంజయ్య,గోపాల్ గౌడ్, శివ,రమేష్ ముదిరాజ్,లక్ష్మణ్,మల్లేష్,బాలకృష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం..

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.. నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..**

త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
షాద్ నగర్ అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదు..అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ రైల్వే స్టేషన్ వద్ద చైతన్య వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన ప్రభు నేతాజీ యూత్ సభ్యులు తుప్పర రవీందర్,గాలిగాని శేఖర్, మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ..ఆకలితో



ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం, దైవత్వం మరెక్కడ లేదన్నారు. ప్రతి ఒక్కరూ మరొకరికి సహాయపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బ్యాగరి యాదయ్య,



జంగ గళ్ళ కృష్ణయ్య, చైతన్య యూత్ ప్రెసిడెంట్ కర్రోల్ల లక్ష్మయ్య, సభ్యులు తుప్పర రమేష్, జోగు బాలరాజ్, తుప్పర గణేష్, తుప్పర శంకర్, గాలిగాని వెంకటయ్య, జోగు అంజయ్య, కరోల్ల రవి, కసిగానీ యాదయ్య, కరాటే నరసింహ, మల్లేష్, బండి కృష్ణ, రవి నాయక్, సిటీ కేబుల్ వెంకటేష్, జంగగళ్ళ ప్రవీణ్, బాలు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తేదీ, వేదిక వివరాలను చేర్చి పత్రిక ప్రచురణకు తుది రూపంలో ఇస్తున్నాను:

త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
మురహరిపల్లి 2BHKలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం
షామీర్‌పేట్ మండలం, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా: మురహరిపల్లి 2దీఎఖ హౌసింగ్ కాలనీలోని 13వ బ్లాక్ ప్రాంగణంలో 20-09-2026, ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.జి. సూర్యనారాయణ, అడ్వకేట్ ఆధ్వర్యంలో, రిటినోవా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి మురహరిపల్లి 2BHK కాలనీకి చెందిన లబ్ధిదారులు, నివాసితులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.
శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ECG, బీపీ, షుగర్ పరీక్షలు, ఫిజియోథెరపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు కంటి మరియు దంత పరీక్షలు చేయించుకున్నారు.



కాలనీ ప్రజల నుంచి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మురహరిపల్లి 2దీఎఖ కాలనీ లబ్ధిదారులు జి. సూర్యనారాయణ, అడ్వకేట్‌ను అభినందిస్తూ, కాలనీ ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు



కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మొహమ్మద్ వసీం, మొబిన్, మాణిక్‌రావు, లక్ష్మణ్ తదితరులు తమ సహాయ సహకారాలను అందించారు. వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన రిటినోవా ఫౌండేషన్, వైద్య బృందం, వాలంటీర్లు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా వ్యాపారవేత్తను గెస్ హౌస్ కు రమ్మన్నది ఎవరు?






**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్.

ఎల్ నినో కంటే, ఎల్ కాంగో వల్లనే తెలంగాణకు నష్టం.
కాంగ్రెస్ ఎంపిలు జీతాలు తీసుకుంటూ,ప్రైవేట్ ఆస్తులపై పోరాడుతరా?
లిమహిళా వ్యాపారవేత్తను గెస్ హౌస్ కు రమ్మన్నది ఎవరు? గెస్ట్ హౌస్ ఎవరిదో తేల్చాలనీ డిమాండ్ చేశారు
భూముల సర్వే చేయాల్సింది అధికారులా?కాంగ్రెస్ ఎంపి లా?
తెలంగాణ ప్రజలు 2024 లో ఓట్లేసి 8 మంది కాంగ్రెస్ , 8 మంది బిజెపి ఎంపిలను గెలిపిస్తే,
కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేట్ వ్యక్తుల ఆస్తుల మీద కల్లు తాగిన కోతుల వలే పోలీస్ పహారా లో దాడులు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
అజీజ్ నగర్ లో పోలీస్ పహారాలో మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అద్దంకి దయాకర్ లు బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు గారి ప్రైవేట్ ఆస్తులపై దాడికి వెళ్లారు.
డిజిపి తెలంగాణలో అసలు పోలీస్ వ్యవస్థ ఉందా?
నేను కూడా రేపు మీ ఇంటికి రావచ్చా? ఇతర ప్రైవేట్ ప్రజల ఆస్తుల పైకి వెళ్తే ఊరుకుంటారా?
కాంగ్రెస్ నాయకులు ముందే సమాచారం ఇచ్చి,సోషల్ మీడియాలో ప్రకటించి,వందలాది మందితో బిఆర్ఎస్ నాయకుల ప్రైవేట్ ఆస్తులపైకి పోతుంటే ఏం చేస్తున్నారు?
ముందస్తు అరెస్టులు ఎందుకు చేయడం లేదు.?
ప్రైవేట్ ఆస్తులపైకి పోవచ్చని చట్టంలో ఎక్కడ ఉంది?

అరికెపూడి గాంధీ గతంలో పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి వందలమందితో, కూకట్ పల్లి నుండి కొండాపూర్ కు వెళ్లి ఎలాగైనా చంపుతానని బెదిరించి వెళ్లారనీ
ఇది కూడా అలాంటిదే, పోలీసులే రక్షణ కల్పించడం విడ్డూరంగా ఉంది.

మొన్న కాంగ్రెస్ నాయకులు సిద్దపేటలో హరీష్ రావు ఫాం హహౌజ్ కు వెళ్తే 3000 మంది పోలీసుల బందోబస్తు పెట్టి పంపారు ఇదికాక న్యాయం డిజిపి .?
మీ పొలం మీదికి వస్తే ఊకుంటరా డిజిపి
మీ ముఖ్యమంత్రి గారి పొలం మీదికి వస్తే ఊరుకుంటరా?
అరెస్ట్ చేసి జైలుకు పంపుతరు కదా. అని వెల్లడించారు
ఎవరైనా అక్రమంగా ఆస్తులు సంపాదిస్తే... ప్రభుత్వ రంగ సంస్థలు ఎన్నో ఉన్నాయి.
సర్వే ,రెవెన్యూ, పోలీస్ , స్టాంప్స్ అండ్ రిజర్వేషన్ల శాఖలు ఉన్నాయి. వారికి ఆదేశాలు ఇచ్చి అక్రమ ఆస్తులపై విచారణ జరిపించవచ్చు కదా?
మంత్రుల ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ కి చెప్పి అధికారులకు చెప్పి విచారణ చేయించవచ్చు కదా. అని
కానీ ఇదేం డ్రామా? ఇందుకేనా ప్రజలు ఓట్లేసి ఎంపిలు,ఎమ్మెల్యేలుగా గెలిపించి అధికారం ఇచ్చింది.
మూడేళ్లలో అధికారంలో కి వచ్చిన తర్వాత ఎందుకు ఇలా చేస్తున్నారు? మొదటి రోజే ఎందుకు ఈ పని చేయలేదు?
జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ, ఎమ్మార్వో, ఆర్డిఓ కు లేఖ రాసి రివ్యూ చేయించండనీ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు వేసుకొని వచ్చి... వాస్కోడిగామా లాగా ఏదో కొత్తది కనిపెట్టినట్టు లైవ్ మీడియా పెట్టి... టెలికాస్ట్ చేయిస్తరు. ఇదేనా తెలంగాణ ప్రజలు కోరుకున్నదన్నారు

తుమ్మలూరు మహేశ్వరం నుండి కొందరు రైతులు భవన్ కు వచ్చారు. అధికారుల మీద నమ్మకం లేదు రైతులకు.
యాదగిరి,నరేష్ వ్యక్తులకు వారి పూర్వికుల నుండి టెనెంట్స్ హక్కులు ఉన్నాయి.హక్కు ప్రకారం న్యాయం చేయాలని
ఎంత మంది అధికారుల దగ్గిరికి వెళ్లినా పట్టించుకోలేదు.
అందుకే తెలంగాణ భవన్ కి వచ్చాం. అని
వారికి 51 ఎకరాల భూమి ఉంది, వాల్ల తాత చనిపోయారు వీరి పేరు మీద పట్టా చేయాలని ఎమ్మార్వోను కలిసి,
ఫిబ్రవరి 3 న ఫిర్యాదు చేస్తే,మార్చి 12 న ఎమ్మార్వో రిపోర్ట్ ఇచ్చారు. 371,372 ,373, 377 లో గద్దగోటి ఎల్లయ్య గారు ఎవరికి అమ్మడం కాని అగ్రిమెంట్ కానీ చేయలేదని తెలిపారు
ఎమ్మార్వో రిపోర్ట్ ఆధారంగా కలెక్టర్ గారిని కూడా కలిశారు. కానీ తిరిగి ఎమ్మార్వో దగ్గరికి వెళ్తే వారం రోజుల తర్వాత, మార్చి 30న ఇంకో రిపోర్ట్ ఇచ్చారు.
ఇది తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారనీ
మనోహర్ రెడ్డి అనుచరులు ఆ భూమి చుట్టూ బ్లూ షీట్స్ కట్టి, జెబి ఇన్ ఫ్రా , భువన్ ఇన్ ఫ్రా, కాంక్రీట్ ఇన్ ఫ్రా. కంపెనీల పేర్లతో బోర్డులు పెట్టి,
అనిల్ కుమార్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి శివ కుమార్ రెడ్డి అవినాష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తులు కబ్జా చేసి, వెంచర్ చేసి,ప్లాట్లు చేసి అమ్ముతున్నారనీ
ఎమ్మెల్యేలు,ఎంపిలు మీకు దమ్ముంటే,మీకు పేదల మీద ప్రేముంటే ఇక్కడికి వెళ్ళండి.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు సమ్మక్క - సారలమ్మ పేరు పెట్టాలి

**ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్**

త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
వరంగల్ విమానాశ్రయానికి సమ్మక్క సారలమ్మ పేరు సూచించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక మేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేసిన ప్రతిపాదనను ఆయన బలపరిచారు.తెలంగాణలో 90 శాతం ఉన్న బహుజనుల ఆరాధ్య దైవాలైన వీరనారీమణుల పేరు పెట్టడమే సముచితమని స్పష్టం చేశారు.ప్రచారంలో ఉన్న కాకతీయ లేదా రుద్రమదేవి పేర్లు కేవలం అగ్రకులాల నామస్మరణను మాత్రమే గుర్తుకు తెస్తాయని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన సమ్మక్క-సారలమ్మల పేరు పెట్టకపోతే ప్రభుత్వం అణగారిన వర్గాలకు వ్యతిరేకమని నిరూపణ అవుతుందని అన్నారు. బహుజనుల ఆకాంక్షను గౌరవించి సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని రవీందర్ మహారాజ్ కోరారు.



# నూతన రేషన్ కార్డుల పంపిణీ



త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
పరిగి మండల పరిధిలోని యావజిగూడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ నర్సింలు,మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి,పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.వెంకట్ రాములు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి,రమేష్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
పరిగి పట్టణంలోని ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్,పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి,వైస్ చైర్మన్ రాజా



పుల్లారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు కేవలం పండుగ మాత్రమే కాదు ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చే సామాజిక సేవా కార్యక్రమం అని,ధర్మశాల కమిటీ ప్రతి ఏటా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింహులు, మాజీ కౌన్సిలర్ మల్లేష్, ఎదిరి కృష్ణ గారు, జగన్ సెట్, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మారుతి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

త్రినేట్ న్యూస్, సెప్టెంబర్ 20:
గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు



మాజీ వార్డు మెంబర్ మంద జగన్ గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ గారు జిఎస్ కల్లేపల్లి రాజు బిజెపి మహంకాళి జిల్లా జనరల్ సెక్రెటరీ మేకల సారంగపాణి గారు బిజెపి శ్యాంసుందర్ గంగపుత్ర మద్దెర్ల కిరణ్ సీనియర్ సికింద్రాబాద్ ఇన్చార్జ్ రిపోర్టర్ మేకల కీర్తి అర్షకిరణ్ బొమ్మ నరేందర్ గోలి జనార్ధన్ నాగరాజు రవి గంజి సురేష్ శెట్టి శ్రీనివాస్ రాజేందర్ రెడ్డి సాయి శరన్ గంగపుత్ర చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్
తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, చింతకింది సాయి కిరణ్ కరుణాకర్,
మధు, శెట్టి సాయి, కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామలశివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, ఆమంచ బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

పండగ ఆఫర్ల కోసం ఎదురు చూస్తున్నారా? అయితే గుడ్‌న్యూస్. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ 'గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2026' సేల్ తేదీని ప్రకటించింది. అక్టోబర్ 8 నుంచి ఈ సేల్ ప్రారంభం కానుంది. మరో ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ కూడా 'బిగ్ బిలియన్ డేస్ 2026' సేల్ తేదీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇది అక్టోబర్ 9న రాబోతుంది. పండగ సీజన్‌లో భాగంగా ఫ్లిప్‌కార్ట్ సేల్ కంటే ఒక్కరోజు ముందుగానే అమెజాన్ సేల్ రావడం గమనార్హం. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్లకు అక్టోబర్ 8నే సేల్ ప్రారంభమవుతుంది. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్‌లో భాగంగా ఎస్‌బీఐ డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు 10 శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందిస్తామని అమెజాన్ తన మైక్రోసైట్‌లో పేర్కొంది. ప్రైమ్ మెంబర్లకు 10 శాతం వరకు అదనపు ఆఫర్లు ఉంటాయని తెలిపింది. సేల్ ఎప్పటివరకు అనేది మాత్రం వెల్లడించలేదు. 8 పీఎం డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, టాప్ 100 డీల్స్, మెగా డీల్స్ పేరుతో పలు రకాల ఆఫర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఆఫర్ల వివరాలు సేల్ తేదీ దగ్గర పడే కొద్ది వెల్లడికానున్నాయి.




## ఈ వారం ఐపీఓలు: 6 పబ్లిక్ ఇష్యూలు.. రూ.3,825 కోట్లు




ఈ వారం కూడా దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఇష్యూ సందడి కొనసాగనుంది . ఆరు కంపెనీలు దాదాపు రూ.3,825 కోట్లు నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఐపీఓకు వస్తున్నాయి. ఎలివేట్ క్యాంపసెస్, వర్మోరా గ్రానిటో వంటి కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఐపీఓ నిధులను మూలధన వ్యయం, వ్యాపార విస్తరణ, రుణాల చెల్లింపులు వంటి అవసరాల కోసం ఆయా కంపెనీలు వినియోగించనున్నాయి.

గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

### ఆరు ఐపీఓలు ఇవే..

హిల్‌హౌస్ ఇన్వెస్ట్‌మెంట్ మద్దతు ఉన్న ఎలివేట్ క్యాంపసెస్ ఈ వారంలో వచ్చే అతిపెద్ద ఐపీఓ. రూ.2,100 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 23న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.343 -362గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు.

టైల్స్, బాత్‌వేర్ తయారీ కంపెనీ వర్మోరా గ్రానిటీ రూ.708 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.140-148గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 22న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 24న ముగియనుంది.

ఇంటిగ్రేటెడ్ స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఏ-వన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్ రూ.405 కోట్ల నిధులను సమీకరించేందుకు ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.385- 405గా నిర్ణయించింది. సెప్టెంబర్ 24న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 28న ముగియనుంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు.

ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన ఆర్మీ ఇన్ఫోటెక్ రూ.300 కోట్ల నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఒక్కో షేరు ధర రూ.350-375గా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ తాజా షేర్లను మాత్రమే విక్రయించనుంది.

ఈపీసీ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ స్వస్తిక ఇన్‌ఫ్రా రూ.161 కోట్లు నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ. 175- 185గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 23-25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది.

అడ్రాయిట్ ఇండస్ట్రీస్ (ఇండియా) రూ.151 కోట్ల నిధుల సమీకరణతో సెప్టెంబర్ 23న ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ.126- 134గా కంపెనీ నిర్ణయించింది.

### లిస్టింగ్ ఇలా..

సెప్టెంబర్ 23న హీరో మోటార్స్, ఎస్ఎస్ రిటైల్స్, జిందాల్ సుప్రీం కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. సెప్టెంబరు 24 ఎన్ఎస్ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్టింగ్‌కు రానున్నాయి.

## చంద్రశేఖరన్ నియామకం చెల్లుబాటు కాదు: టాటా ట్రస్ట్స్

దిల్లీ: టాటా గ్రూపులో ముసలం రోజురోజుకూ తీవ్రమవుతోంది. టాటా సన్స్ (ఝు ంశీఅం) బోర్డు సమావేశంలో ఎన్. చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్ల కాలానికి ఛైర్మన్‌గా పునర్నియమిస్తూ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని, అది చెల్లుబాటు కాదని టాటా ట్రస్ట్ వాదిస్తోంది. ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్ల మెజారిటీ సమ్మతి అవసరం అని పేర్కొంది. సెప్టెంబర్ 17న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో బోర్డు డైరెక్టర్లు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని ఆమోదించారు. అయితే, బోర్డులో అతిపెద్ద వాటాదారు అయిన టాటా ట్రస్ట్ ఈ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టాటా సన్స్‌లో సుమారు మూడింట రెండు వంతుల వాటా కలిగిన టాటా ట్రస్టులకు ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా.. చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు వ్యతిరేకంగా ఓటు వేశారు. బోర్డులోని టాటా ట్రస్టుల నామినీ అయిన వేణు శ్రీనివాసన్ మాత్రం చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు మద్దతు తెలిపారు.

బోర్డు సమావేశంలో ఎలాంటి ప్రతిష్టంభన లేదని టాటా ట్రస్ట్ పేర్కొంది. ట్రస్ట్ నామినేట్ చేసిన ఇద్దరు డైరెక్టర్లలో ఒకరు వ్యతిరేకంగా ఓటు వేశారు కాబట్టి తీర్మానం చట్టబద్ధంగా ఆమోదం పొందలేదని ఓ ప్రకటనలో పేర్కొంది. “టాటా




సన్స్ బోర్డులో ఇద్దరు టాటా ట్రస్ట్ నామినీలు ఉన్నారు. ఇద్దరిలో మెజారిటీ అంటే ఇద్దరు. ఒకరు కాదు. సెప్టెంబర్ 17న ఒక డైరెక్టర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. అందువల్ల ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం టాటా ట్రస్టుల నామినీ డైరెక్టర్ల అనుకూల మద్దతు లభించలేదు. కాబట్టి తీర్మానం పూర్తిగా ఆమోదం పొందలేదు” అని టాటా ట్రస్ట్ పేర్కొంది. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కు 66 శాతం వాటా ఉంది.


బోర్డు గణనతో సంబంధం లేదని, ఆర్టికల్స్ ట్రస్ట్-నామినేటెడ్ డైరెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని టాటా ట్రస్ట్ చెబుతోంది. “ఓటు ఫలితం 4:1గా ఉన్నా లేదా ఇంకో సంఖ్య ఉన్నా సంబంధం లేదు. ఒక నిబంధనకు లోబడి తీర్మానం జరిగిందా? లేదా అనేది ముఖ్యం. తాజా ఉదంతంలో అలా జరగలేదు” అని ట్రస్ట్ పేర్కొంది. కాస్టింగ్ ఓటు వాదననూ టాటా ట్రస్ట్ తిరస్కరించింది. మొత్తం బోర్డు స్థాయిలో ఓట్లు సమానంగా వచ్చినప్పుడు మాత్రమే ఛైర్మన్ స్థానంలో నోయల్ టాటా కాస్టింగ్ ఓటు వాడుకలోకి వస్తుందని స్పష్టం చేసింది. మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ తొలగింపునకు సంబంధించిన వ్యాజ్యం సందర్భంగా టాటా సన్స్ ఇవే

## హెర్నీటా హాఫ్ సెంచరీ.. గోదావరి గోల్డెన్ ఈగల్స్ విజయం

మంగళగిరి: డబ్ల్యూఏపీఎల్‌లో భాగంగా వైజాగ్ ఫైర్ బర్డ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గోదావరి గోల్డెన్ ఈగల్స్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. 135 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన వైజాగ్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే పరిమితమైంది. పెంద్యాల సరయు 34, ఆయేషా సింగ్ 34, విశ్వశ్రీ 22 రన్స్ చేశారు. గోదావరి బౌలర్లలో అక్షయ 3 వికెట్లు పడగొట్టింది. విన్నీ సుజన్, సృష్టి శేఖర్, వైష్ణవి తలో వికెట్ తీశారు. అక్షయ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో 3 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది.

అంతకు ముందు బ్యాటింగ్ చేసిన గోదావరి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 134/9 పరుగులు చేసింది. హెర్నీటా ఫ్లవియా పెరీరా 61లి పరుగులతో సత్తా చాటింది. మిగతా బ్యాటర్లెవరూ అంతగా రాణించలేదు. వైజాగ్ బౌలర్లలో సాయి తన్మయి, రిషిక చెరో 3 వికెట్లు పడగొట్టారు. శర్వాణి, యశస్విని, శరణ్య తలో వికెట్ తీశారు.






## ఆసియా క్రీడలు..
## స్పృహ తప్పి పడిపోయిన భారత అథ్లెట్

జపాన్‌లో ఆసియా క్రీడలు ఘనంగా జరుగుతున్నాయి. భారత్‌కు చెందిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (వీహీూ) ఫైటర్ వరుణ్ సన్యాల్ అస్వస్థతకు గురయ్యాడు. ఆదివారం క్రీడల్లో పాల్గొనడానికి సిద్ధమవుతుండగా.. అతడు క్రూయిజ్ షిప్‌లో స్పృహ తప్పి పడిపోయినట్లు ఎంఎంఏ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు నిఖిల్ కుందేరా వెల్లడించారు. నేపాల్‌కు చెందిన అథ్లెట్ వరుణ్ సన్యాల్‌ను గమనించి.. సమాచారం ఇవ్వడంతో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉంది. అనారోగ్యం కారణంగా అతడు క్వార్టర్ ఫైనల్ నుంచి డిస్క్వాలిఫై అయినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ కుమారుడే వరుణ్ సన్యాల్.

## సెమీస్‌లో బంగ్లా చిత్తు.. ఫైనల్‌లో భారత అమ్మాయిలు







ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో పతకం ఖాయమైంది. క్రికెట్‌లో భారత మహిళా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. దీంతో శ్రీలంకతో తుది పోరులో తలపడనుంది. మంగళవారం ఫైనల్ జరగనుంది. ఇక కాంస్య పతకం కోసం పాకిస్థాన్ - బంగ్లాదేశ్ తలపడతాయి.

టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (100లి: 49 బంతుల్లో 3 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకం బాదేసింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ (40), స్మృతి మంధాన (37) రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 15.4 ఓవర్లలో 81 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ దిలారా అక్తెర్ (27) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, నందని శర్మ 3, శ్రీ చరణి 2.. క్రాంతి గౌడ్, శ్రేయాంక పాటిల్ తలో వికెట్ తీశారు.

షఫాలీ ధనాధన్..

ఆసియా కప్ నుంచి మంచి ఫామ్‌లో ఉన్న షఫాలీ వర్మ.. ఇప్పుడు ఆసియా గేమ్స్‌లోనూ అదే జోష్ కొనసాగిస్తోంది. ఇక సెమీస్‌లో బంగ్లా బౌలింగ్‌ను ఊచకోత కోసింది. చివరి ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండిపోయిన ఆమె.. సిక్సర్ల వర్షం కురిపించింది. స్మృతి మంధానతో కలిసి తొలి వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. గుణాలన్ కమలిని (3) విఫలమైనా.. హర్మన్‌తో కలిసి షఫాలీ మరింత దూకుడుగా ఆడింది. 94 పరుగులు జోడించింది. ఆఖర్లో రిచా ఘోష్ (9లి) సిక్స్ కొట్టడంతో భారత్ స్కోరు 190ం

## వలవరిన్ అద్భుతం.. సింగిల్స్‌లోనూ సిల్వర్ మెడల్

### ఎలావెనిల్, సోనమ్ ఉత్తమ్ మస్కర్, విదర్శ కె వినోద్



ఆసియా క్రీడల్లో (ూంఝుఅ +ుఎవం 2026) భారత యువ షూటర్ ఎలావెనిల్ వలవరిన్ అద్భుతం చేసింది. ఇప్పటికే టీమ్ విభాగంలో రజతం సాధించిన ఆమె.. వ్యక్తిగత విభాగంలోనూ పతకం సొంతం చేసుకుంది. 10 మీటర్ల రైఫిల్ విభాగంలో రెండో ప్లేస్ సాధించింది. జపాన్‌కు చెందిన హినట టైచి 253 పాయింట్లు సాధించి స్వర్ణం కైవసం చేసుకుంది. వలవరిన్ 252.4 పాయింట్లతో సిల్వర్ మెడల్‌ను దక్కించుకుంది. సౌత్ కొరియా షూటర్ బాన్ హ్యోజిన్ (230.4) మూడో ప్లేస్‌లో నిలిచి కాంస్యం అందుకొంది.

టీమ్ ఈవెంట్‌లోనూ..

అంతకుముందు ఆసియా క్రీడల్లో (2026) భారత్‌కు తొలి పతకం షూటింగ్ విభాగంలో వరించింది. మహిళల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో రజత పతకాన్ని సాధించింది. ఎలావెనిల్ వలరివన్, సోనం, విదర్శ వినోద్‌ల త్రయం అద్భుత ప్రదర్శనతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఈ విభాగంలో చైనా స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.

# ‘ది ప్యారడైజ్’ ప్రేక్షకుల అంచనాలని అందుకుంటుంది. మాస్, యాక్షన్ థియేటర్ అదిరిపోయేలా ఉంటుంది.

**జడల్ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ తెలుగు సినిమాలో రాలేదు.నా కెరీర్ లోనే ఎక్కువ హార్డ్ వర్క్ చేసిన సినిమా ప్యారడైజ్.**

**ప్యారడైజ్ యాక్షన్ ఎమోషన్ ఆడియన్స్ షాక్ వాల్యూ తో చూస్తారు. మదర్ సన్ ఎమోషన్ ని ఫ్యామిలీ ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.**

**డైరెక్టర్ శ్రీకాంత్ థియేటర్ ఊగిపోయే ఎమోషన్ యాక్షన్ ను డిజైన్ చేశారు: న్యాచురల్ స్టార్ నాని**

న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘ది ప్యారడైజ్’. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా న్యాచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

సెప్టెంబర్ మీకు బాగా కలిసి వచ్చింది కదా?

-నా కెరీర్ స్టార్ట్ అయిందే సెప్టెంబర్ లో. ‘అష్టా చమ్మా’ సెప్టెంబర్‌లోనే రిలీజ్ అయింది. ‘భలే భలే మగాడివోయ్’ కూడా సెప్టెంబర్‌లోనే వచ్చింది. ఇప్పుడు ఆ హిట్ సెంటిమెంట్ ‘ప్యారడైజ్’కి వర్క్ అవుట్ అవుతుందని నమ్ముతున్నాను.

జడల్ క్యారెక్టర్ గురించి చెప్పగానే మీకు ఏమనిపించింది?

-కథలో నుంచి వచ్చిన లుక్ అది. నాకు చాలా కొత్తగా అనిపించింది. ఇప్పటివరకు నేను చేసిన పాత్రలు అన్నీ బాగా రిలేటబుల్‌గా, తెలిసిన ఒక పర్సన్ లాంటి ఫీలింగ్ వచ్చే రోల్స్. ఇందులో క్యారెక్టర్ మాత్రం జనరల్ సొసైటీలో పెరిగిన వ్యక్తి కాదు. అది ఏంటి అనేది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థం అవుతుంది. ఆ క్యారెక్టర్‌కి బిగినింగ్ నుంచే ఒక మ్యాడ్‌నెస్ ఉంటుంది. ఆ క్యారెక్టర్‌ని ఆడియన్స్ ఒక షాక్ వాల్యూతో చూస్తారు. నిజానికి తెలుగులోనే ఇలాంటి క్యారెక్టర్ చాలా కొత్త. నా మీద ఆ క్యారెక్టర్ ఇంకా ఫ్రెష్‌గా ఉంటుంది.

మీ సినిమాలంటే ఫ్యామిలీ ఆడియన్స్ కదా.. ఈ సినిమా ఎలా ఉంటుంది?

-ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూసే సినిమా ఇది. మదర్-సన్ ఎమోషన్ అద్భుతంగా ఉంటుంది. ఒక కమర్షియల్ సినిమా నుంచి ఏమైతే ఆశిస్తారో అన్నీ ఉన్నాయి. ఫ్యామిలీస్ అందరూ కలిసి హ్యాపీగా చూడొచ్చు.

అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా ఉండబోతుంది?

మేము ‘జెర్సీ’, ‘గ్యాంగ్ లీడర్’ చేశాం. బిగినింగ్ నుంచి ఎండ్ వరకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో హోల్డ్ చేసి పట్టుకెళ్లే అవకాశం ఈ సినిమాతో వచ్చింది. వందకి రెండింతలు చేశాడు. శ్రీకాంత్-అనిరుధ్ కిల్లర్ కాంబినేషన్. వాళ్ల వల్లే ‘ఆయా షేర్’, ‘ఏషు నాగుల కట్ట’ లాంటి సాంగ్స్ సాధ్యమయ్యాయి.

మోహన్ బాబు గారి క్యారెక్టర్ గురించి?

శ్రీకాంత్ కథ చెప్పినప్పుడే మోహన్ బాబు గారు అయితే బాగుంటుంది అని అన్నాడు. కాకపోతే ఆయన ఈ క్యారెక్టర్ చేస్తారా లేదా అనేది నాకు డౌట్. ఎందుకంటే చాలా నెగిటివ్, బ్రూటల్ క్యారెక్టర్. శ్రీకాంత్ కథ చెప్పడానికి మోహన్ బాబు గారి దగ్గరికి వెళ్లాడు. ఆయన చాలా ఎక్సైట్‌మెంట్ ఫీల్ అయ్యారు. అది చూసి నేను షాక్ అయ్యాను. ఈ కథ విన్నప్పుడే ఇది చాలా పెద్ద సినిమా అవుతుందని నమ్మిన మొదటి వ్యక్తి మోహన్ బాబు గారు. ఇందులో విలన్‌గా ఆయన చేసే కొన్ని పనులు ఉంటాయి. అవన్నీ చూసి ఆడియన్స్ కచ్చితంగా షాక్ అవుతారు.

పాన్ ఇండియా ప్రమోషన్స్ గురించి?

ఈ సినిమా కంటెంట్ అన్ని ప్రాంతాల్లో రీచ్ అయ్యి ఉంది. చాలా అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం ప్రేక్షకులు ఎంతో ప్రేమను ఇస్తున్నారు. అందుకే డబ్బింగ్ విషయంలో అస్సలు రాజీపడను. వాళ్లు ఇచ్చే ప్రేమకు మనమిచ్చే కనీస గౌరవం అది. చాలా అద్భుతమైన క్వాలిటీతో అన్ని భాషల్లో రిలీజ్ అవుతుంది.

మీ సినిమాల్లో ఎక్కువ యాక్షన్ ఉన్న సినిమా ఇదే కదా?



సినిమాల్లో యాక్షన్ కథలో భాగంగా ఎక్కడో ఒక మూమెంట్‌లాగా వచ్చింది. యాక్షన్‌గా ప్రొజెక్ట్ చేసేలా ఉండేది కాదు. కాకపోతే ఒక నటుడుగా అన్ని రకాలు ఎక్స్‌ప్లోర్ చేయాలి. మంచి యాక్షన్ సినిమా చేద్దామంటే నేను పెద్ద ఆసక్తి చూపించను. ఒక మంచి కథ చెప్పి అందులో యాక్షన్ ఉంటే ఇష్టపడతాను. ‘ప్యారడైజ్’ కథలోనే యాక్షన్ ఉంది. అందులో ప్రతి యాక్షన్ కూడా ఒక ఎమోషన్‌తో మొదలవుతుంది. ప్రతి దెబ్బ వెనక ఒక ఎమోషన్ ఉంటుంది.

మీరు కెరీర్‌లో ఫస్ట్ టైమ్ చాలా ఎక్కువగా డ్యాన్స్ చేశారు కదా?

శ్రీకాంత్ దృష్టిలో నేను పెద్ద డ్యాన్సర్‌ని (నవ్వుతూ). నివ్వు డ్యాన్స్ చేస్తే మస్తు ఉంటది అన్న అని చెప్తుంటాడు. నేను డ్యాన్స్ చేస్తుంటే చాలా ఎంజాయ్ చేస్తాడు. శ్రీకాంత్ కోసం చేయాలనుకున్నాను. తన నమ్మకం నిజమైంది. పాటలు రిలీజ్ అయిన తర్వాత అందరూ సర్‌ప్రైజ్ అయ్యారు. చాలా గొప్పగా సెలబ్రేట్ చేసుకున్నారు. నేను ఎంజాయ్ చేశాను. ఇందులో రెండు పాటలు డ్యాన్స్ కూడా సినిమా నుంచి దూరంగా వెళ్లి చేసినట్టుగా ఉండదు. అది సిట్యువేషన్‌గా ఉంటుంది. ఇందులో మరో పాట రాబోతుంది. ‘ఆయా షేర్’, ‘ఏషు నాగుల’ కంటే ముందే నా కారులో, ఫోన్‌లో లూప్‌లో ప్లే అయిన సాంగ్ ‘అంజనా అంజనీ’. బ్యూటిఫుల్ సాంగ్ అది. త్వరలోనే రిలీజ్ అవుతుంది.

మదర్ సెంటిమెంట్ గురించి?

మా గ్లింప్స్‌ని రిలీజ్ చేసినప్పుడు ఒక తల్లి తన కొడుకు గురించి చెప్పే కథగా మొదలు పెట్టాము. టీజర్‌లో కూడా మెయిన్ ఎలిమెంట్ మదర్ మీదే కట్ చేశాము. సినిమా మొదలయ్యేదే మదర్ ఎమోషన్‌తో, మదర్‌తో ఎండ్ అవుతుంది. ఆ ఎమోషన్ మనసులో నిలిచిపోతుంది. అది మీకు హ్యాంగోవర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. మూడు, నాలుగు రోజులు ‘ప్యారడైజ్’ మీ మైండ్ నుంచి వెళ్లదు.

‘ప్యారడైజ్’ అనేది ప్లేస్ గురించి?

‘ప్యారడైజ్’ అనే ప్లేస్‌లో సవారి అనే ఒక ట్రైబ్‌కు సంబంధించిన కథ ఇది. అక్కడ సవారీలకు గుర్తింపు లేదు. వాళ్ల ఉనికిని కూడా ఎవరు పట్టించుకోరు. వాళ్లని చంపేసినా సరే కేసు కూడా పెట్టరు. ఐడెంటిటీ కోసం చేసిన ఒక తిరుగుబాటు. 1984-85 టైమ్‌లైన్ మధ్య ఉంటుంది. ‘సలార్’, ‘కేజీఎఫ్’ సినిమాలు చూస్తున్నప్పుడు ఆ ప్రాంతాలు ఉన్నాయా లేదా అనేది పక్కన పెడితే అక్కడ చూపించిన వరల్డ్‌కి మనం రిలేట్ అవుతాం. ఇందులో ఉన్న ‘ప్యారడైజ్’ కూడా అలాంటి ఫీలింగ్ కలిగిస్తుంది. అలా రిలేట్ చేసుకునే ఫీలింగ్ ఇస్తుంది. సినిమా చూస్తున్నప్పుడు ప్యారడైజ్ ప్రపంచంలోకి వెళ్లిపోతారు. ప్యారడైజ్ ప్రపంచంలో లీనమైపోతారు.

శ్రీకాంత్ ట్రీట్‌మెంట్ ఎలా ఉంటుంది?

శ్రీకాంత్ ఒక ఆడియన్‌గా మాస్ కమర్షియల్ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తాడు. తను ఏం చేసినా సరే తెలియకుండానే థియేటర్‌లో ఆడియన్స్ రియాక్షన్ ఎలా ఉంటుందనే చూస్తాడు. మానిటర్లు చూస్తున్నప్పుడు థియేటర్‌లో దీనికి రియాక్షన్ వస్తుందనిపించినప్పుడే టేక్ ఓకే చేస్తాడు. ఏదైనా సీన్ బాగా వచ్చిన రోజు నా దగ్గరికి వచ్చి ‘థియేటర్ ఊగిపోద్దన్న’ అంటాడు. అది తన నమ్మకం. తను మాస్‌ని ఒక దైవంలాగా భావిస్తాడు. శ్రీకాంత్ నరనరాల్లో మాస్ ఉంది. ఆ మాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుంది.

ఇందులో ఒక రెండు ఎపిసోడ్లు చాలా రాడికల్‌గా తీశాడు. నా ఫేవరెట్ ఎపిసోడ్స్. ఆడియన్స్ చూసి చాలా సర్‌ప్రైజ్, షాక్ అవుతారు.

ఇందులో చాలా రిస్కీ షాట్లు కూడా మీరే స్వయంగా చేశారు.. దానివల్ల మీకు గాయాలు కూడా అయ్యాయి అని విన్నాం?

నాకు ఇష్టం, ఓపిక ఉన్నాయి. అన్ని నేనే స్వయంగా చేశాను. ఇంకో 15 ఇయర్స్ తర్వాత డూప్‌కి అప్పచెప్తానేమో (నవ్వుతూ). డూప్ చేస్తే నేను ఎంజాయ్ చేయలేను. అది నా ప్రాబ్లం. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ అందరికీ చెప్తాను సినిమాలో లెగ్ షాట్ అయినా, హ్యాండ్ కనిపించే షాట్ అయినా నేనే స్వయంగా చేస్తా. స్క్రీన్ మీద చూసుకున్నప్పుడు ‘అబ్బా.. ఇది డూప్ షాట్’ అని అనిపిస్తే ఆ కాంప్లిమెంట్‌ను నేను జెన్యూన్‌గా తీసుకోలేను.

జడలతో నటించడం ఎలా అనిపించింది?

అందరూ ఆ లుక్ చూసి సర్‌ప్రైజ్ అయ్యారు. ఇందులో ప్రతి డీటెయిల్‌కి ఒక కారణం ఉంటుంది. ఇందులో మీరు చూస్తుంది సవారీల బొట్టు. ఎవరినైనా బలవంతంగా తీసుకెళ్లి టాటూ వేస్తే వాడు సవారీ అయిపోయినట్టే. అలాగే ముక్కుపుడక, చైను అన్నిటికీ ఒక ఇంపార్టెన్స్ ఉంటుంది. మేకప్ వేసుకోవడానికి గంట నలభై నిమిషాలు పడుతుంది. మళ్లీ మేకప్ తీయడానికి ఒక 20 నిమిషాలు పడుతుంది. కొన్నిసార్లు ఏకధాటిగా 36 గంటల పాటు షూట్ చేశాం. లోపల స్కాల్ప్ అంతా రెడ్‌గా మారిపోయేది.

-‘ప్యారడైజ్’ నా కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ యాక్షన్ బ్లాక్స్ ఉన్న సినిమా. ఫ్యూచర్‌లో కూడా ఇదే ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ యాక్షన్ చేస్తానేమో కానీ ఇంతకంటే ఎక్కువ కష్టపడను. ఎందుకంటే ఈ జడల వల్ల. ఈ జడలతో యాక్షన్ చేయడం అనేది ఎంత సమస్యగా ఉంటుందో ఊహించలేం. ఈ సినిమా మొత్తం చాలా రోప్ వర్క్ ఉంటుంది. యాక్షన్ చేస్తున్నప్పుడు జడ రోప్‌కి చుట్టుకునేది. నా కష్టం చూసి ఫైట్ మాస్టర్లు ఈ కష్టం అసలు ఎలా భరిస్తున్నారని నా మీద చాలా జాలి పడ్డారు.

రాఘవ్ క్యారెక్టర్ గురించి?

ఇందులో తన బాడీ లాంగ్వేజ్ చాలా లైట్ హార్టెడ్‌గా ఉంటుంది. కానీ ఒక్కొక్కసారి చాలా బ్రూటల్‌గా ఉంటాడు. ఇందులో రాఘవ్‌కి సంబంధించిన మూమెంట్ థియేటర్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు. అలాగే సంపూ బిర్యాని పాత్ర కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.

హీరోయిన్ క్యారెక్టర్ గురించి?

ఈ కథలో హీరోయిన్ క్యారెక్టర్ చాలా సాలిడ్‌గా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఎమోషనల్ స్టోరీ ఆర్క్ చాలా ఇంపార్టెంట్. అది చాలా సర్‌ప్రైజింగ్ రోల్.

మీ అబ్బాయి జున్ను రియాక్షన్ ఏంటి?

తను ప్రస్తుతం ‘ప్యారడైజ్’ పాటలే వింటున్నాడు. వినాయక చవితికి ‘ఏషు నాగుల’ పాటని పెర్ఫార్మ్ కూడా చేశాడు.

ఈ జడల్ క్యారెక్టర్‌లో మీ అమ్మగారు చూసినప్పుడు వారి ఫీలింగ్?

మా అమ్మగారికి నేను ఎంత వైలెంట్ సినిమాలు చేయడం ఇష్టం లేదు. ‘జులాయి’ సినిమాలో లాగా కొంచెం పువ్వులు, అమ్మాయిలు స్టైల్‌లో హ్యాపీ సినిమాలు చేయమని చెప్తుంది (నవ్వుతూ).

ఫైనల్ అవుట్‌పుట్ విషయంలో నిర్మాత ఎలా ఉన్నారు?

అవుట్‌పుట్ విషయంలో, బిజినెస్ విషయంలో ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. అనుకున్న సమయంలో రిలీజ్ చేయడానికి అందరం ఒత్తిడి తీసుకున్నాం. అందరూ 24 గంటల పాటు పనిచేశారు. ఇప్పటికే సినిమా ఒకటి రెండు సార్లు వాయిదా పడాల్సి వచ్చింది. ఈసారి అనుకున్న సమయానికి ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావాలని, క్వాలిటీ కాంప్రమైజ్ కాకుండా ఇవ్వాలని మేము అందరం అహర్నిశలు పని చేశాం.

డైరెక్టర్ శ్రీకాంత్ టైమ్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి మీరు ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు కదా.. దానివల్ల కెరీర్ ఎఫెక్ట్ అవుతుందా?

ఏం ఎఫెక్ట్ ఉండదు. సుకుమార్ గారికి ‘పుష్ప’ డిలే అయినంత మాత్రాన కెరీర్ ఎఫెక్ట్ అయిందా? క్వాలిటీ ప్రొడక్ట్ డెలివర్ చేయనప్పుడే కెరీర్ దెబ్బతింటుంది తప్ప, డిలే వల్ల కాదు. క్వాలిటీ ప్రొడక్ట్ ఇవ్వడంలో శ్రీకాంత్ ఎక్కడ కాంప్రమైజ్ అవ్వలేదు. ఒక క్వాలిటీ ప్రొడక్ట్ ఇవ్వడంలో డిలే అయితే అది కెరీర్‌కి ఏం నష్టం ఉండదు. రిజల్ట్ మాత్రమే కెరీర్‌ని డిసైడ్ చేస్తుంది.

ఇందులో ఎవరితో యాక్షన్ చేయడానికి ఎక్కువ ఎంజాయ్ చేశారు?

ఇందులో యాక్షన్ చూడడానికి ఎంజాయ్‌గా ఉంటుంది కానీ చేయడానికి మాత్రం అంత ఎంజాయ్ కాదు (నవ్వుతూ). ప్రతి రోజు



బురదో, వర్షమో ఏదో ఒక దాంట్లోకి తీసుకెళ్లి పడేసేవాడు శ్రీకాంత్. అది స్క్రీన్ మీద చూడండి బాగుంటుంది. కానీ చేయడానికి కాదు (నవ్వుతూ).

కీర్తి సురేష్ గారి సాంగ్ చేయడం ఎలా అనిపించింది?

మేము ఆల్రెడీ కలిసి పని చేశాము. ఇప్పుడు మరొకసారి పని చేయడం ఒక రీయూనియన్‌లా అనిపించింది.

-సోనాలి గారు మదర్ క్యారెక్టర్‌లో అద్భుతంగా చేశారు. ఇందులో హీరో ఎంత కష్టపడతాడో తల్లి పాత్ర కూడా అంత కష్టం పెట్టారు. వర్షాల్లో, బురదలో ఇలా రకరకాల చోట్ల తను ఎక్కడా కంప్లైంట్ చేయకుండా, కావాల్సినంత టైం కేటాయించి కోపరేట్ చేశారు. ఈ సినిమాకి తన బెస్ట్ ఛాయిస్. తనకు చాలా మంచి ప్రశంసలు వస్తాయి.

-ఇందులో నైట్‌లో జరిగిన యాక్షన్ సీక్రెట్స్ అన్నీ చాలా అద్భుతంగా ఉంటాయి. శ్రీకాంత్ ఫైట్‌ని కూడా ఒక సీన్‌లాగా రాశాడు. ప్రతి విజువల్ ఇంపాక్ట్ ఇచ్చుకునేలా డిజైన్ చేశాడు.

-ప్రేక్షకులు చాలా ఎక్స్‌పెక్టేషన్స్‌తో థియేటర్‌కి వస్తున్నారు. వాళ్లందరికీ సాటిస్ఫాక్షన్ చేస్తామనే నమ్మకం మా టీం అందరికీ ఉంది.

ఆల్ ది బెస్ట్.

-థాంక్యూ.



## ‘టైగర్ 3’ దర్శకుడితో సారా?

బాలనటిగా కెరీర్ ఆరంభించి.. ప్రస్తుతం అగ్రతారల అవకాశాల్ని అందుకుంటూ కెరీర్‌లో మంచి జోష్ మీదుంది బాలీవుడ్ యువకథానాయిక సారా అర్జున్. ఈ మధ్యే ‘ధురంధర్’ చిత్రాల్లో తనదైన నటనతో ఆకట్టుకొని బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ తార.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ‘టైగర్ 3’ ఫేమ్ మనీశ్ శర్మతో ఓ చిత్రం కోసం సారా చేతులు కలిపినట్లు సమాచారం. “పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా దీన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నారు దర్శకుడు. ఇందులో సారా సరసన ‘సప్నే వర్సెస్ ఎవ్రీవన్’ చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న అంబ్రీశ్ వర్మ కనిపించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం నాయికతో చర్చలు చేస్తోంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి” అని బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

## అక్టోబర్ 2 న తత్వం థియేట్రికల్ విడుదల

కొత్త కథతో, ఉత్కంఠభరితమైన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి కలిగించేలా తెరకెక్కుతున్న చిత్రం ‘తత్వం’ మర్డర్ మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలై మంచి ఆదరణ పొందుతోంది. కాగా ఈ చిత్రంను అక్టోబర్ 2 న సినిమాను థియేట్రికల్ విడుదల చేస్తూ నట్లు ప్రకటించారు మేకర్స్ . దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ మంచి ఎమోషనల్ కనెక్టవిటి ఉన్న థ్రిల్లర్ ఇది. సంగీతానికి స్కోప్ ఉన్న చిత్రమిది. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరికి నచ్చింది. ఈ సినిమాలో అన్ని ఎలిమెంట్స్ కుదిరాయి. అందరూ ఈ సినిమా కోసం ఎంతో సపోర్ట్ చేశారు. అర్జున్ కోలా ఈ రోజు కోసం ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్నాడు. అనుకున్న కథను మించి దర్శకుడు తెరకెక్కించాడు. అందరికి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా’ అన్నారు.



దర్శకుడు అర్జున్ కోలా మాట్లాడుతూ “ సంగీతానికి ప్రాధ్యాన్యమున్న చిత్రమిది. చేతన్ భరద్వాజ్ కథకు తగ్గట్టుగా అద్భుతమైన ట్యూన్స్ ఇచ్చాడు. మన చుట్టు జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ ఆధారంగా తయారుచేసుకున్న కథ ఇది. కథ తప్పకుండా అందరికి ఎంగేజింగ్‌గా ఉంటుంది. వంశీ గారి అన్వేషణ తరహాలోనే అందర్ని కట్టిపడేసే సినిమా ఇది. ఈ సినిమాలో ఉంటే ట్విస్ట్ ఆడియన్స్‌కు షాకింగ్‌గా ఉంటుంది।’అన్నారు.

.ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: భరత్ రోంగలి, ఎడిటర్: విప్లవ్ నైషదం,కెమెరా: భరత్ పట్టి, డిఐ: భూషణ్, దర్శకుడు: అర్జున్ కోల, నిర్మాత:



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
సోమవారం సెప్టెంబర్ 21,2026
www.trinetnews.com

# రెండు భాగాలూ... ఏకకాలంలో!




కొనసాగింపు చిత్రాలు, యూనివర్స్ సినిమాలు, ఫ్రాంచైజీలు... ఇలా కొత్త కొత్త పేర్లతో ఈ మధ్య సినిమాలు సందడి చేస్తున్నాయి. అగ్ర కథానాయకుల చిత్రాలనగానే ఈ పేర్లు కచ్చితంగా ప్రచారంలోకి వస్తుంటాయి. పెద్ద కథలు, భారీ హంగుల కారణంగా ఆయా కథల్ని, కథా ప్రపంచాల్ని ఒక భాగంతో సరిపెట్టకుండా... తదుపరి కూడా కొనసాగించేందుకు ప్రయత్నిస్తుంటారు దర్శకనిర్మాతలు. అది మార్కెట్ వ్యూహంలో ఓ భాగం కూడా! ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' కథ కూడా పలు భాగాలుగా కొనసాగనుందని సమాచారం. చాలావరకు సినిమాలు ఒక భాగం ప్రేక్షకుల ముందుకొచ్చాకే, మరో భాగం పనులు మొదలవుతుంటాయి. అయితే 'డ్రాగన్' మాత్రం ఏకకాలంలోనే రెండు భాగాల చిత్రీకరణని పూర్తి చేసుకొంటోందని సమాచారం.తొలి భాగం విడుదలైన కొన్ని రోజుల్లోపే, మరో భాగాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే వ్యూహంతో చిత్రబృందం పనిచేస్తున్నట్టు సమాచారం. అందుకే కథానాయకుడు ఎన్టీఆర్ గాయం కారణంగా కొన్ని రోజులుగా సెట్‌కి దూరంగా ఉంటున్నప్పటికీ, 'డ్రాగన్' చిత్రీకరణ మాత్రం కొనసాగుతోంది. ఎన్టీఆర్ లేని సన్నివేశాల్ని ఇతర తారాగణంపై తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ లూగర్ పాత్రలో సందడి చేయనున్న విషయం తెలిసిందే. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్నారు. అనిల్ కపూర్ ముఖ్యభూమిక పోషిస్తున్నారు.బాలీవుడ్ తారలు అలియాభట్, షాహిద్ కపూర్ కూడా ఇందులో కీలక పాత్రల్ని పోషించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆసియా క్రీడల బరిలో మాధవన్ కుమారుడు.. పోస్ట్ పంచుకున్న నటుడు



ప్రముఖ నటుడు ఆర్.మాధవన్ కుమారుడు వేదాంత్ మాధవన్ స్విమ్మింగ్ పోటీల్లో రికార్డులు సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన '20వ ఏషియన్ గేమ్స్-2026' కోసం సాధన చేస్తున్నారు. స్విమ్మింగ్ పూల్‌లో రేసు కోసం సిద్ధంగా ఉన్న కొడుకు ఫొటోను మాధవన్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. వేదాంత్ ఫ్రీస్టైల్ స్విమ్మర్‌గా అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే ఎన్నో పతకాలు సాధించారు. మలేషియన్ ఓపెన్‌లో ఐదు స్వర్ణాలు, డానిష్ ఓపెన్‌లో ఒక స్వర్ణం, ఒక రజతం గెలుపొందారు. లాత్వియన్, థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీల్లో కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. కామన్వెల్త్ యూత్ గేమ్స్‌లో ఐదో స్థానంలో నిలిచారు. భారత్ తరఫున స్విమ్మింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న యువ క్రీడాకారుల్లో వేదాంత్ ఒకరని ఒలింపిక్స్ అధికారిక వెబ్‌సైట్ కొనియాడింది.ఒక స్టార్ హీరో కొడుకుగా కాకుండా, స్విమ్మర్‌గా తనకంటూ ఓ సొంత గుర్తింపు తెచ్చుకోవాలన్నదే తన లక్ష్యమని వేదాంత్ గతంలో చెప్పారు. తోటి క్రీడాకారులు తనను తనలాగే చూసి గౌరవించే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు, కొడుకు విజయాల పట్ల మాధవన్ ఎంతో గర్వంగా ఉన్నారు. తన సినిమా కెరీర్ కంటే, కొడుకు ఎంచుకున్న క్రీడా రంగమే తనకు అత్యంత ముఖ్యమైనదని ఆయన పలుమార్లు చెప్పారు.

# నా దృష్టిలో అందమంటే అదే.. బాడీ షేమింగ్‌పై స్పందించిన కత్రినా

నటి కత్రినా కైఫ్ శరీరాకృతిపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో అనవసరపు చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఆమెపై వచ్చిన ట్రోల్స్‌ను ఖండిస్తూ పలువురు సినీ ప్రముఖులు నటికి మద్దతుగా నిలిచారు. తాజాగా ఈ అంశంపై కత్రినా పరోక్షంగా స్పందించారు. తన దృష్టిలో అందం అంటే ఆరోగ్యంగా ఉండడమేనని అన్నారు.ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ప్రారంభంలో కఠినమైన అందాల కొలతలకు ప్రాధాన్యం ఇచ్చేదాన్నని.. అయితే సమయంతో పాటు అందంపై తన దృక్పథం పూర్తిగా మారిపోయిందని కత్రినా తెలిపారు. "నేను పరిశ్రమకు వచ్చిన తొలినాళ్లలో అందం అంటే.. ఇలానే ఉండాలి అని కొన్ని నియమాలు పెట్టుకున్నాను. కానీ, ఇప్పుడు నా దృష్టిలో అందంగా ఉండటం అంటే.. మనకి మనం ఉన్నతంగా కనిపించడమే. మన శరీరాన్ని ఆరోగ్యంగా కాపాడుకుంటూ.. మనసును ప్రశాంతంగా ఉంచడమే అసలైన సౌందర్యం. పైకి కనిపించేది అందం కాదు.. మనం ఎంత ఆత్మవిశ్వాసంతో ఉన్నామనేది ముఖ్యం" అని కత్రినా అన్నారు.ప్రసవానంతరం బరువు పెరిగారంటూ కత్రినా కైఫ్‌పై



వచ్చిన ట్రోల్స్‌ను సెలబ్రిటీలు ఖండిస్తున్నారు. తాజాగా నటి ఖుష్బూ కూడా దీనిపై పోస్ట్ పెట్టారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత శరీరంలో అనేక హార్మోన్ల మార్పులు రావడం సహజమని, దానిని అర్థం చేసుకోకుండా హేళన చేయడం సరికాదని హితవు పలికారు. గతంలో తాను కూడా ఇలాంటి బాడీ షేమింగ్ విమర్శలను ఎన్నోసార్లు ఎదుర్కొన్నానని తెలిపారు. మహిళలు తమను తాము ప్రేమించుకోవడం ముఖ్యమన్నారు. అదే విమర్శకులకు మనమిచ్చే గట్టి సమాధానమని చెప్పారు.



# 'చిరు లీక్స్'.. 'కాకా'లో తన పాత్ర పేరు చెప్పేసిన చిరంజీవి

చిరంజీవి కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కాకా'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల చిరు పుట్టినరోజు సందర్భంగా టైటిల్‌తో పాటు, గ్లింప్స్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తన సినిమాలకు సంబంధించి చిరంజీవి ముందే లీక్స్ ఇస్తుంటారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'కాకా'లో తన పేరు వెల్లడించారు. ఇందులో ఆయన 'కదిరి కాళిదాస్'గా నటిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇది సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతోంది.

## "సమవర్తి" సినిమా ఎమోషన్, యాక్షన్ తో ఆకట్టుకుంటూ ప్రేక్షకులకు ఒక గ్రేట్ అడ్వెంచర్ ఫీల్ కలిగిస్తుంది - టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సత్యదేవ్




వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్. ఆయన హీరోగా "సమవర్తి" అనే ఇంట్రెస్టింగ్ సినిమాలో నటిస్తున్నారు. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న 16వ చిత్రమిది. "సమవర్తి" సినిమాను రుద్ర పిక్చర్స్ బ్యానర్ ఓ పంచభూత ప్రొడక్షన్స్, స్ పై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్. వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ఎడిటర్ ఆదిత్య మాట్లాడుతూ - "సమవర్తి" టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. ఈ మూవీ వరల్డ్ ఎలా ఉండబోతుందో టీజర్ లో కొంత పరిచయం మాత్రమే చేశాం. సినిమా చాలా బిగ్ స్పాన్ లో ఉంటుంది. త్వరలోనే థియేట్రికల్ రిలీజ్ ద్వారా మీ ముందుకు రాబోతున్నాం. అన్నారు.

డీవోపీ హర్ష మల్లికార్జున మాట్లాడుతూ - ఈ కథ చెప్పినప్పుడు ఒక పెద్ద బ్యానర్ లో నిర్మించాల్సిన స్పాన్ ఉన్న సినిమా అనిపించింది. అయితే మా ప్రొడ్యూసర్స్ కు మూవీ మేకింగ్ మీద ఉన్న ప్యాషన్ చూసినప్పుడు మా బ్యానర్ చిన్నది కాదు అనే ఫీల్ కలిగింది. సత్యదేవ్ అన్నను మీరు ఎలా చూడాలని అనుకుంటున్నారో ఈ సినిమాలో అలా చూస్తారు. ఇది నా మొదటి సినిమా కావడం హ్యాపీగా ఉంది. అన్నారు.

డీవోపీ దేవ్ దీప్ మాట్లాడుతూ - చాలా మంచి కథతో వస్తున్న చిత్రమిది. ఈ సినిమాలో సత్యదేవ్ గారి పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. డీవోపీగా ఆయన పర్ ఫార్మెన్స్ ను చూసి సర్ ప్రైజ్ అయ్యాను. అన్నారు.

క్రియేటివ్ ప్రొడ్యూసర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ - మా యంగ్ టీమ్ ను నమ్మి అవకాశం ఇచ్చిన మా హీరో సత్యదేవ్ గారికి థ్యాంక్స్. ఈ సినిమాకు మా ప్రొడ్యూసర్స్ ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేము. ఈ చిత్రంతో మనం హిట్ కొట్టబోతున్నామని కాన్ఫిడెన్స్ తో ఉన్నాం. అన్నారు.

ప్రొడ్యూసర్ శశిధర్ మాట్లాడుతూ - సినిమా నిర్మించాలనే ఆలోచన నాకు లేదు. అయితే అజయ్ ఈ కథ చెప్పినప్పుడు ఇంప్రెస్ అయ్యాను, ఈ సినిమా నిర్మించేందుకు ముందుకొచ్చాను. ఇప్పుడు ఈ వేదిక మీద చెబుతున్నా...నా లైఫ్ లో తీసుకున్న బెస్ట్ డెసిషన్ "సమవర్తి" సినిమాను ప్రొడ్యూస్ చేయడమే. నాతో పాటు సినిమాను ప్రొడ్యూస్ చేసిన శివచరణ్ అన్న పూర్తి సపోర్ట్ అందించారు. శ్రీకాంత్ గారు కథ విని అడగగానే డేట్స్ ఇచ్చారు. ఎంతో ఇన్వాల్వ్ అయి మూవీలో నటించారు. మా మూవీకి వర్క్ చేసిన టీమ్ అంతా ప్యాషన్ తో పనిచేశారు. వాళ్ల వర్క్ చూశాకే నాకు సినిమా మీద నమ్మకం ఏర్పడింది. ఐపీఎల్ కప్ కొట్టడానికి విరాట్ కు 18 ఏళ్లు పట్టింది. సత్యదేవ్ అన్న ఈ సినిమాతో పెద్ద సక్సెస్ అందుకోబోతున్నాడు. ఈ సినిమా తర్వాత ఆయనకు తిరుగులేదు. డైరెక్టర్ అజయ్ తనకు కావాల్సిన ఔట్ పుట్ వచ్చేవరకు రాజీపడడు. "సమవర్తి" సినిమా థియేటర్స్ లో మ్యాజిక్ చేయబోతోంది. తెలుగు ఇండస్ట్రీ స్టాండర్డ్స్ మార్చేసే చిత్రమిది. అన్నారు.

ప్రొడ్యూసర్ శివచరణ్ రెడ్డి జక్కిడి మాట్లాడుతూ - మా సినిమాకు ప్యాషనేట్ టీమ్ దొరకడం సంతోషంగా ఉంది. సత్యదేవ్ గారి దగ్గర నుంచి శ్రీకాంత్ గారు, ప్రతి ఒక్కరూ బాగా పర్ ఫార్మ్ చేశారు. ప్రతి టెక్నీషియన్ సినిమా కోసం కష్టపడి పనిచేశారు. ఎంతో ఎఫర్ట్ పెట్టి ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశాం. మా సినిమా పెద్ద హిట్ అవుతుంది. మా టీమ్ లోని ప్రతి ఒక్కరి కెరీర్ లో గుర్తుండిపోయే విజయం సాధిస్తుంది. మీరు ఎప్పటిలాగే యంగ్ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ గానవి లక్ష్మణ్ మాట్లాడుతూ - మా మూవీ టీజర్ కు మీ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఎగ్జైటింగ్ గా ఉంది. డైరెక్టర్ అజయ్ గారు ఈ కథ చెప్పినప్పుడు స్టోరీ నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఈ సినిమాలో నటించాలని బలంగా కోరుకున్నాను. మాది చిక్ మంగళూరు ప్రాంతం. చుట్టూ అడవులతో, జంతువులతో ఉన్న అందమైన ప్రదేశం. అడవి, అక్కడి నుంచి వచ్చే జంతువులతో మా ప్రాంతం వాళ్లు ఎదుర్కొన్న అనుభవాలను మా నాన్న కథలుగా చెప్పేవారు. హ్యూమన్, నేచర్ వంటి అంశాలు ప్రధానంగా ఉన్న ఈ కథ నా దగ్గరకు వచ్చినప్పుడు హ్యాపీగా అనిపించింది. మా టీమ్ తమ ప్యాషన్ తో ఈ కథకు ప్రాణం పోశారు. ప్రతిసారీ వైవిధ్యమైన కథలతో సినిమాలు చేసే సత్యదేవ్ గారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం సంతోషంగా ఉంది. అలాగే శ్రీకాంత్ గారికి మేమంతా అభిమానులం. ఆయనతో కలిసి నటించే అవకాశం ఈ సినిమా కలిగించింది. అన్నారు.

నటుడు మోహన్ భగత్ మాట్లాడుతూ - ఈ చిత్రంలో రాజీ అనే పాత్రలో నటించాను. ఈ కథ నాకు తెలుసు. ఈ సినిమాతో సత్యదేవ్ పెద్ద విజయం సాధించబోతున్నారు. అజయ్ అండ్ టీమ్ కష్టపడటమే కాదు ఇష్టపడి పనిచేస్తారు. ఈ సినిమాకు అజయ్ పెద్ద ఆర్టిస్టులను తీసుకున్నారు. వాళ్లంతా తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకోబోతున్నారు. త్వరలోనే థియేటర్స్ లో మీ అందరినీ కలుస్తాం. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సంజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ - ఆరంభం సినిమాతో నేను మ్యూజిక్ డైరెక్టర్ అయ్యాను. రెండేళ్లుగా సినిమాలు చేస్తున్నాను. బ్రోచేవారెవరురా సినిమా చూసి సత్యదేవ్ అన్నకు పెద్ద ఫ్యాన్ అయ్యాను. శ్రీకాంత్ గారు మాకు స్ఫూర్తిగా నిలుస్తుంటారు. ఇప్పటిదాకా యూత్ సినిమాలకు మ్యూజిక్ చేశాను. "సమవర్తి"తో మాస్, కమర్షియల్ సినిమాకు సంగీతం అందించే అవకాశం కలిగింది. అన్నారు.

డైరెక్టర్ అజయ్ నాగ్.వి. మాట్లాడుతూ - రెండేళ్ల క్రితం ఆరంభం అనే సినిమా చేశాం. సినిమాను క్రియేటివ్ గా చిత్రీకరించడమే మేకింగ్ అని నమ్మాం. అదే సినిమా జర్నీ అనుకునేవాళ్లం. కానీ సినిమా మార్కెటింగ్, రిలీజ్ అనే విషయాలు మాకు అర్థం కాలేదు. అయినా మా ఆరంభం సినిమాకు మంచి పేరొచ్చింది. మేము మరో సినిమా చేసే అవకాశం వస్తుందా, మళ్లీ మా టీమ్ అంతా కలిసి పనిచేస్తామా అనుకునే టైమ్ లో సత్యదేవ్ అన్న పిలిచి ఈ సినిమా అవకాశం ఇచ్చారు. ఆయనకు ఒక థియేట్రికల్ బ్లాక్ బస్టర్ సినిమా సమవర్తితో ఇవ్వబోతున్నాం. సత్యదేవ్ అన్న గురించి మేము ఇక్కడ ఎంత చెప్పినా తక్కువే. ఆయన ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డారు అనేది మీరు టీజర్ లో చూశారు. సత్యదేవ్ అన్న షూటింగ్ లో గాయపడ్డారు. శ్రీకాంత్ గారి క్యారెక్టర్ ఈ కథకు చాలా కీలకం. ఆయన క్యారెక్టర్ వల్లే కథ మొదలవుతుంది. మా ప్రొడ్యూసర్స్ ఎంతో సపోర్ట్ చేశారు. వాళ్ల సహకారం వల్లే ఇంత భారీగా సినిమాను రూపొందించగలిగాము. మా క్రియేటివ్ ప్రొడ్యూసర్ వినయ్ సినిమాకు పెద్ద సపోర్ట్ గా నిలబడ్డారు. కథలో చాలా కీలకంగా ఉండే పాత్రను అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు హీరోయిన్ గానవి లక్ష్మణ్. అన్నారు.

యాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ - డైరెక్టర్ అజయ్ నా ఇంటికి వచ్చి కథ చెప్పారు. కథ బాగా నచ్చింది. ఈ సినిమా నేను ఒప్పుకోవడానికి మెయిన్ రీజన్ నా సోదరుడి లాంటి సత్యదేవ్. ఈ చిత్రంలో నాది డిఫరెంట్ క్యారెక్టర్. స్పెషల్ గా ఉంటుంది. హీరో చేయాల్సిన క్యారెక్టర్ ఇది. ఇవన్నీ క్యాల్కులేట్ చేసుకుని ఈ సినిమాలో నటించాను. ఈ సినిమాకు పనిచేసిన వాళ్లు యువకులు. పాతికేళ్ల వయసు లోపువాళ్లే. వాళ్లతో పనిచేయడం ఫ్రెష్ గా అనిపించింది. నా క్యారెక్టర్ గురించి ఎక్కువగా చెబితే రివీల్ అవుతుంది. కర్ణాటకలో ఈ సినిమా షూటింగ్ చేశాం. ఉదయం మొదలుపెడితే మళ్లీ తెల్లవారుఝాము వరకు షూటింగ్ చేశారు. ఈ టీమ్ ను చూస్తుంటే నా కెరీర్ ప్రారంభం రోజులు గుర్తొచ్చాయి. మేమూ మొదట్లో అలాగే కష్టపడేవాళ్లం. నా క్యారెక్టర్ సీన్స్ మామూలుగా పదిహేను రోజులు పడుతుంది. కానీ వీళ్లు ఐదారు రోజుల్లో చేశారంటే ఆశ్చర్యపోయాను. ఆర్టిస్ట్ సపోర్ట్ ఉంటే ప్రొడ్యూసర్ కు ఎంత మనీ సేవ్ చేయొచ్చు అనేది వీళ్ల టీమ్ ను చూస్తే తెలుస్తుంది. సత్యదేవ్ వండర్ ఫుల్ యాక్టర్. ఏ క్యారెక్టర్ లోనైనా లీనమైపోతాడు. ఆయనతో కలిసి ఈ సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో కొత్త సత్యదేవ్ మీకు కనిపిస్తాడు. సత్యదేవ్ వన్ మ్యాన్ షో ఈ సినిమా. అన్నారు.

హీరో సత్యదేవ్ మాట్లాడుతూ - ఈ సినిమా కథ విన్నప్పుడు, నటిస్తున్నప్పుడు, ఎడిటింగ్ లో చూస్తున్నప్పుడు..ఈ సినిమాను మీరు నేను కలిసి థియేటర్స్ లో అనేక సార్లు చూస్తాం. ఈ సినిమాను మీరు పెద్ద హిట్ చేస్తారు అనే నమ్మకం కలిగింది. ఈ టీజర్ ను మీతో పాటు చూస్తున్నప్పుడు నా మనసులో సేమ్ ఫీలింగ్ రిపీట్ అయ్యింది. ఈ అకేషన్ ను బాగా ఎంజాయ్ చేస్తున్నాను. ఆడిషన్స్ ద్వారా సినిమాల అవకాశాలు పొందాను, నేను నటించిన సినిమాలు చూసి మరో సినిమా ఇచ్చారు. అంతేగానీ నేను ఇప్పటిదాకా ఎవర్నీ సినిమా చేయమని అడగలేదు. అందుకు నా మొహమాటమే కారణం. నా మొహమాటం వదిలిపెట్టి నాతో సినిమా చేయి అని నేను అడిగిన మొదటి వ్యక్తి డైరెక్టర్ అజయ్. నాకు సమవర్తి దక్కినట్లు.. మీ ప్రేమ విషయంలో అయినా, ఆఫీస్ లో మీ జీతం విషయమైనా మొహమాటం లేకుండా నిజాయితీగా అడగండి మీకు తప్పకుండా దక్కుతుంది. మీ అందరికీ మీ సమవర్తి దక్కాలని కోరుకుంటున్నా. ఆరంభం తర్వాత అజయ్ కు కొందరు హీరోల నుంచి ఆఫర్స్ వచ్చాయి. కానీ ఆయన ఎంతో హానెస్ట్ గా నాతో సినిమా చేశారు. అజయ్ అంత హానెస్ట్ పర్సన్ ను నేను చూడలేదు. ఇలాంటి బ్యూటిఫుల్ మూవీ నాకు దక్కడం సంతోషంగా ఉంది. సినిమా విషయంలో ఒక పిచ్చి ప్యాషన్ తో ఉంటాడు అజయ్. నేను డ్రీమ్ గా భావించిన షాట్స్, సీన్స్ నాతో అజయ్ ఈ చిత్రంలో చేయించాడు. టీజర్ రిలీజ్ కే సినిమా రిలీజ్ అంత టెన్షన్ పడ్డాం. సమవర్తి సినిమాకు ఒక వండర్ ఫుల్ టీమ్ పనిచేసింది. ఈ టీమ్ మెంబర్స్ ఫ్రెండ్షిప్ కోసం ఈ సినిమా హిట్ అవ్వాలి. దక్షిణ భారత్ లో ఎన్ని అడవులు ఉన్నాయో అన్నింట్లో మేము షూటింగ్ చేశాం. చిత్రీకరణ సమయంలో అడవి జంతువులను, పాములను చూశాం. మాకొక గ్రేట్ అడ్వెంచర్ అనిపించింది. థియేటర్స్ లో మీకూ అదే ఫీల్ కలిగిస్తుంది. మా మూవీలో నటించిన శ్రీకాంత్ అన్నకు స్పెషల్ థ్యాంక్స్. అన్నారు.

నటీనటులు - సత్యదేవ్, శ్రీకాంత్, దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్, తదితరులు

టెక్నికల్ టీమ్
ఆర్ట్ డైరెక్టర్ - మొంద్రు రవికుమార్
కాస్ట్యూమ్ డిజైనర్ - ప్రియాంక రెబెకా శ్రీనివాస్
ప్రొడక్షన్ డిజైనర్ - ఉల్లాస్ హైదర్
ఎడిటర్ - ఆదిత్య తివారి
డీవోపీ - హర్ష మల్లికార్జున, దేవ్ దీప్ గండికుండు
మ్యూజిక్ - సంజిత్ యెర్రమల్లి
క్రియేటివ్ ప్రొడ్యూసర్ - వినయ్ రెడ్డి మామిడి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - ఉజ్వల్ బీఎం
ప్రొడ్యూసర్స్ - శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి

# దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

**దళితులకు, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది ..**

**దళితుల భూములకు సంపూర్ణ రక్షణ..**

**ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**విషప్రచారాన్ని నమ్మొద్దు**

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:
దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని, వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాల క్రితం దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశీస్సులతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.
సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎప్పుడూ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రం లో పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు.
భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములు ఇచ్చి ఆ భూమిపై హక్కు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూముల పంపిణీ, అలాగే పోడు భూముల విషయంలో గిరిజనులకు సుమారు 2 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు.
భూమిలేని వారికి భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ విధానం అని స్పష్టం చేశారు.
దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిన దొరవారి మాటలు నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు.
రెవెన్యూ శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తరపున దళిత కుటుంబాలకు తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని "మీ అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని ఆయన అన్నారు.
భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని మంత్రి అన్నారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.
దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఎవరో ఏదో చెప్పారని భయపడాల్సిన అవసరం లేదు. మీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇస్తోంది. వాస్తవాలను తెలుసుకోకుండా ఎలాంటి విషప్రచారాన్ని నమ్మవద్దు. " అని మంత్రి పేర్కొన్నారు. దళితులను రెచ్చగొట్టి వారి భూముల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే ప్రయత్నాలను అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు.
దశాబ్దాలుగా భూములపై హక్కులు లేక ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమైన దళిత, గిరిజనులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.
రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు.
భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళిత, గిరిజనులకు వారి భూములపై హక్కులను కల్పించి మరింత పటిష్టం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంఅని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.
దళిత కుటుంబాలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీసీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటం అవసరం

**2027 జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ చేర్చి కులగణన చేపట్టాలి**

**-జాతీయ ఓబీసీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, త్రైనెట్ న్యూస్,
సెప్టెంబర్ 20: 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్లో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో శాస్త్రీయంగా లెక్కించినప్పుడే వారికి జనాభా ప్రాతిపదికన న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు
బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో నిర్వహించిన "ఓబీసీ జనాభా గణనపై కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలు – ఓబీసీల తక్షణ బాధ్యతలు- భవిష్యత్ కార్యాచరణ" అనే అంశంపై జరిగిన జాతీయ ఓబీసీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, జాతీయ స్థాయిలోని వివిధ ఓబీసీ సంఘాల నాయకులు, మేధావులు, ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ నేతలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లోని ఓబీసీ ఫోరం ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో బీసీల సమస్యలపై కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను కూడా కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

### తెలంగాణలో కులగణనను పూర్తి చేశాం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టేందుకు చర్యలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. వివిధ వర్గాల నిపుణులు, మేధావులు, స్టేక్‌హోల్డర్ల అభిప్రాయాలను తీసుకుని ప్రశ్నావళిని రూపొందించామని చెప్పారు.
రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి స్వీయ ప్రకటన ఆధారంగా సమాచారాన్ని సేకరించామని, ప్రతి 150 కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగిని కేటాయించి కులగణన ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు.
బీసీలకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలంటే ఖచ్చితమైన ఎంపిరికల్ డేటా అవసరమని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కులగణన ద్వారా ఎంపైరికల్ డేటాను సేకరించిందని తెలిపారు.
దేశంలో వివిధ వర్గాల జనాభా లెక్కలు నిర్వహిస్తున్నప్పటికీ, బీసీల జనాభాను లెక్కించడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కులగణన కేవలం జనాభా లెక్కల ప్రక్రియ కాదని, అది సామాజిక న్యాయానికి పునాది అని స్పష్టం చేశారు.

### 50 శాతం పరిమితిపై పునరాలోచన అవసరం

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని మంత్రి స్పష్టం చేశారు. అయితే బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరిగే విషయంలో 50 శాతం రిజర్వేషన్ పరిమితి అడ్డంకిగా మారకూడదన్నారు.
తెలంగాణలో కులగణన పూర్తి చేసి దేశానికి ఒక మార్గాన్ని చూపించామని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. "బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కించాలి.. జనాభాకు అనుగుణంగా న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి.. 2027 జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్‌ను చేర్చాలి.. బీసీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారు



**కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసింది**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:
మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాల్లో ఎల్ నినో వల్ల వర్షాలు లేవని, తీవ్ర కరువు పరిస్థితులు కనబడుతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ , నాడు కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులు గత10ఏళ్లలో పూర్తి చేసి ఉంటే నేడు రైతులకు ఇంత గోస ఉండేది కాదని మంత్రి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,
బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందే బిఆర్ఎస్ నాయకులని మంత్రి విమర్శించారు.
కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
ఓ బచ్చాగాడు నిన్న వచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.
జూరాల, నెట్టంపాడు ప్రాజెక్ట్ లో ఎవరి కాలంలో పూర్తి అయ్యాయో ప్రజలకు తెలుసన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తరువాత ప్రారంభించిన కాళేశ్వరం కట్టిందు కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పాలమూరుకు నిధులు ఇవ్వకుంటే, పాలమూరు ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. దొర కేసీఆర్ ను అప్పుడు మహబూబ్ నగర్ ఎంపీగా గెలిపించారు.
10 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరుకు ఏం చెయ్యలేదని మంత్రి అన్నారు.
ఆరోజు పాలమూరు ప్రజలు గెలిపించకపోతే ఇంట్లో పండుకుంటుంటే, పాలమూరు ప్రజల అండలేకపోతే ముఖ్యమంత్రి ఆ కాకపోతుండే... అడుక్కొని తింటుంటే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మీద పడి దోచుకొని తిని లక్షలకోట్ల అప్పు చేసారని,
చావు దినాలకు వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారు.. సిగ్గుండాలి అని కేటీఆర్ ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంక్షేమం, ప్రజాసేవ తెలుసు అని, బీఆర్ఎస్ నాయకులకు దోపిడీ మాత్రమే తెలుసన్నారు. అయ్యాకొడుకులు 100 ఎకరాలు అక్రమంగా సంపాదించారని మంత్రి ఆరోపించారు.

# ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించిన వాసవి క్లబ్





**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: వాసవి క్లబ్ హాలియా గ్రేటర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ఇంజనీర్ కె. కళ్యాణి, సబ్ ఇంజనీర్ కటుకూరి శేఖర్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఇంజనీరింగ్ రంగంలో సేవలందిస్తున్న కె. కళ్యాణి, కటుకూరి శేఖర్‌లను వాసవి క్లబ్ హాలియా గ్రేటర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇంజనీర్ల సేవలను కొనియాడుతూ వారి వృత్తిపరమైన కృషిని అభినందించారు.
కార్యక్రమంలో ఐపీసీ శోభన్ బాబు, జిల్లా చైర్మన్ బచ్చు సతీష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు కేశ శేఖర్, అంకిశెట్టి రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





హైదరాబాద్ త్రైనెట్ న్యూస్ 20:
విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ తంత్రి అన్నారు. ఆర్ ఎస్ లోటస్ అపార్ట్‌మెంట్ లో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అత్యంత భక్తిశ్రద్ధలతో తమ అపార్ట్మెంట్ లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామ్మోహన్ రాధారి, వెంకట్రమణి, బ్రహ్మ, సత్య, అజిత్, ప్రసాద్, విజయ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కాచెల్లెళ్ల మృతిపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి..

**కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శ**

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:
ములుగు మండలం కాశీందేవిపేటలో నీటికుంటలో పడి మృతి చెందిన అహ్మద్ పాషా కుమార్తెలు సమ్యాన్, ఆసియా కుటుంబాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫోన్‌లో పరామర్శించారు. ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆస్పత్రిలో మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చింది



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



సోమవారం సెప్టెంబర్ 21,2026
www.trinetnews.com

# గ్రామీణ ఉపాధి కల్పనలో కోదాడ మెగా జాబ్ మేళా మైలురాయి

**350 కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్**
**30 వేలకుపైగా రిజిస్ట్రేషన్లు.. 5,725 మంది అభ్యర్థుల షార్ట్‌లిస్ట్**
**-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:** విద్యావంతులైన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేయాలన్న లక్ష్యంతో నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతమైంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో సుమారు 350 కంపెనీలు ఒకే వేదికపైకి రాగా, 30 వేల మందికిపైగా ఉద్యోగార్థులు నమోదు చేసుకున్నారు. వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 5,725 మంది అభ్యర్థులు తదుపరి నియామక ప్రక్రియకు షార్ట్‌లిస్ట్ అయ్యారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి నేతృత్వంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఈ భారీ నియామక కార్యక్రమం గ్రామీణ నిరుద్యోగ సమస్యను ప్రధానాంశంగా తీసుకుంది. భౌగోళిక దూరం, ఉద్యోగ సమాచార లోపం, ఆర్థిక పరిమితుల కారణంగా ప్రముఖ సంస్థలను చేరుకోలేకపోతున్న గ్రామీణ యువతకు స్థానికంగానే అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన యువత ఈ మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాచార సాంకేతికత, ఫార్మా, తయారీ, వైద్య ఆరోగ్య రంగం, బ్యాంకింగ్, రిటైల్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన సంస్థలు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించాయి. గ్రామీణ కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నప్పటికీ, వారికి సరైన సమయంలో ఉద్యోగ సమాచారం అందడం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, సంస్థలను సంప్రదించడం, ఇంటర్వ్యూల కోసం పదేపదే నగరాలకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఒక యువకుడి గ్రామ చిరునామా లేదా కుటుంబ ఆర్థిక పరిస్థితి అతని ఉద్యోగ అవకాశాలకు అడ్డంకిగా మారకూడదన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

అర్హులైన ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న కంపెనీలు, తొలి అవకాశం కోసం నిరీక్షిస్తున్న గ్రామీణ యువతను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి మధ్య ఉన్న అంతరాన్ని ఈ మేళా తగ్గించిందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, నైపుణ్యాలను నేరుగా సంస్థల ప్రతినిధుల ముందు ప్రదర్శించడంతోపాటు సంఘటిత రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలపై అవగాహన పొందారని తెలిపారు.

గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళా అనుభవానికి కొనసాగింపుగా కోదాడలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో చేపట్టారు. పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ఐదు జిల్లాల అధికార యంత్రాంగంతో ముందస్తుగా సమన్వయం చేసుకుని యువతను పెద్ద ఎత్తున సమీకరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ కార్యక్రమానికి సహకారం అందించాయి. జాబ్ మేళాలో పాల్గొన్న యువతను ఉద్దేశించి శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంలో కోదాడ మెగా జాబ్ మేళా రాష్ట్రంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఒకే వేదికపైకి సుమారు 350 కంపెనీలను తీసుకురావడం అసాధారణమైన ప్రయత్నమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి భారీ ఉద్యోగ మేళాలను నిర్వహించి యువత నివసిస్తున్న ప్రాంతాలకు చేరువలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఐటీ--పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులతో వారు మాట్లాడి, ఉద్యోగ అవకాశాలు పొందిన అభ్యర్థులను అభినందించారు. ఐదు జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంతోపాటు పరిశ్రమలు--ఉద్యోగార్థుల మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి కోదాడ మెగా జాబ్ మేళా బలమైన వేదికగా నిలిచింది. అర్హత, ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువతకు కొత్త ఆశలు కల్పిస్తూ గ్రామీణ ఉపాధి కల్పనలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది.

# ఇందిరమ్మ ఇండ్లు అలాట్‌మెంట్ లెటర్లు నేడే

**రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20 :** అన్ని ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ ప్రాజెక్టుల కింద ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన అలాట్‌మెంట్ లెటర్లు సోమవారం నుండి జారీ చేయబడతాయని

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఎంపికైన లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు ఎస్ఎంఎస్

వాట్సాప్ ద్వారా అలాట్‌మెంట్ లెటర్లు నేరుగా పంపించబడతాయని తెలిపింది. అదేవిధంగా, లబ్ధిదారులు తమ అలాట్‌మెంట్ లెటర్లను పొందేందుకు తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచబడతాయని పేర్కొంది.

ఎంపికైన లబ్ధిదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లతో పాటు టీజీఎచ్బీ వెబ్‌సైట్‌ను కూడా పరిశీలించవలసిందిగా సూచించింది. సోమవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌కు గౌరవ రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

రాయదుర్గంలో మల్కం చెరువు వెనుక భాగంలో ఉన్న సుమారు 2.85 ఎకరాల ప్రభుత్వ/తెలంగాణ హౌసింగ్ బోర్డు భూమిలో, ఒక్కొక్కటి సుమారు 528 చ.అ. విస్తీర్ణంతో 480 ఫ్లాట్లు నిర్మించడానికి ప్రతిపాదించబడిందని బోర్డు తెలిపింది. ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారు కేవలం రూ.6.00 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం ఒక్కో ఫ్లాట్‌కు రూ.5.00 లక్షల సబ్సిడీ అందించడంతో పాటు భూమి మొత్తం వ్యయాన్ని కూడా భరిస్తోందని తెల్పింది.

ఇందిరమ్మ ఇండ్లు ప్రాజెక్టు కోసం వినియోగిస్తున్న 2.85 ఎకరాల భూమి విలువ సుమారు రూ.752 కోట్ల నుంచి రూ.767 కోట్ల వరకు ఉంటుందని తెల్పింది.

ప్రధాన ప్రాంతంలో, సాధారణ మార్కెట్‌లో సమానమైన ఫ్లాట్ విలువ సుమారు రూ.50 లక్షలు ఉండే పరిస్థితిలో కూడా, ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి కేవలం రూ.6.00 లక్షల లబ్ధిదారు వాటాతో, అదనంగా రూ.5.00 లక్షల ప్రభుత్వ సబ్సిడీ మరియు ఉచిత భూమితో ఇందిరమ్మ ఇండ్లు ఫ్లాట్‌ను అందిస్తోంది. తద్వారా ప్రధాన ఉపాధి కేంద్రాలు మరియు నగర మౌలిక సదుపాయాలకు సమీపంలో సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో గృహ సదుపాయం కల్పిస్తోంది.

రాయదుర్గంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన సంబంధిత అలాటీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యక్రమ స్థలానికి చేరుకొని, పెద్ద సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ చైర్మన్ హౌసింగ్ కమిషనర్ కోరారు.

# ఎం.ఐ.జి.హెచ్ కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు









**ముఖ్య అతిథులతో సందడి**

**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,20.** గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా భక్తిశ్రద్ధలతో ఘనంగా ఎం.ఐ.జి.హెచ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈసారి ప్రత్యేకంగా ముఖ్య అతిథులను ఆహ్వానించి వారి సందడితో నిర్వాహకులు కాలనీవాసులను భక్తులను ఆకట్టుకున్నారు. ముందుగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాలనీకి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు కాలనీవాసులు ఐదు శాలువాతో గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సి.హెచ్ సురేష్ బాబు విచ్చేసి గణనాథుడికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు నిర్వాహకులు ఆయనని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం గబ్బర్ సింగ్ సినిమా ఫేమ్ నటుడు సాయి కాలనీకి విచ్చేసి పూజలు నిర్వహించారు కాలనీవాసులు కలిసికట్టుగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎం.ఐ.జి.హెచ్ కాలనీకి రావడం చాలా సంతోషంగా ఉందని కాలనీవాసులు కలిసికట్టుగా ఉండి మట్టి గణనాధుని పూజించడం ప్రకృతి పర్యావరణాన్ని కాపాడడంలో భాగస్వాములవడం అభినందనీయమని వారు అన్నారు.

ఆదివారం మహా పూర్ణ హేమంత్ తో పాటు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని కాలనీవాసులు నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం మండపానికి కాలనీవాసులు అందరూ చేరుకొని భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ గణనాథుడికి మంగళహారతి అర్పిస్తూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకోవడం ఆటలాడుతూ సందడి చేస్తున్నారు. గణనాధుని కాలనీలోనే ఆటపాటలతో భక్తి సద్దలతో గంగమ్మ ఒడికి గణనాధుని నిమజ్జనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని కాలనీవాసులు తెలిపారు.

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన జి. కిరణ్ కుమార్



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20:** తెలంగాణ నుంచి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ ) సభ్యుడిగా ఎన్నికైన జి. కిరణ్ కుమార్ నేడు న్యూఢిల్లీలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మన్నన్ కుమార్ మిశ్రా తో పాటు పలువురు బీసీఐ సభ్యులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి పదవీకాలం ముగించుకుంటున్న బీసీఐ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి కూడా కార్యక్రమానికి హాజరై కిరణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. కిరణ్ కుమార్ గత 25 సంవత్సరాలకు పైగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ, న్యాయవాదుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్నారు. ఆయన మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ (ఎంసీసీబీఏ ),నాంపల్లి, హైదరాబాద్లో జనరల్ సెక్రటరీగా, అనంతరం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. బార్ అసోసియేషన్‌లో ఆయన పదవీకాలంలో న్యాయవాదుల కోసం పలు సంక్షేమ మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు కృషి చేశారు. బీసీఐ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ న్యాయవాదుల సమస్యలు, అవసరాలు మరియు వారి హక్కులను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకెళ్లి, న్యాయవాదుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, గౌరవం, రక్షణ కోసం నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు. అలాగే రాష్ట్ర బార్ కౌన్సిళ్లను మరింత బలోపేతం చేయడం, న్యాయవాదులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను జాతీయ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయడం తన ప్రధాన లక్ష్యాలలో భాగమని కిరణ్ కుమార్ తెలిపారు.

# తార్నాకలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు..





**విజయేందర్ లాషియల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..**

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20 :** తార్నాక స్ట్రీట్ నంబర్ 10లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. విజయేందర్ లాషియల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు ప్రతిరోజూ విశేష పూజలు అందుకుంటున్నాడు. నవరాత్రుల సందర్భంగా భక్తుల కోసం ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. గత పదేళ్లుగా విజయేందర్ లాషియల్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, అన్నదానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# గణేష్ సురక్ష సంకల్ప్ లో మహిళలకు అవగాహన..



**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 20 :** గణేష్ సురక్ష సంకల్ప్-2026 కార్యక్రమంలో భాగంగా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ కే.ఎల్. రెడ్డి నగర్ లోని వక్రతుండ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్, రామ్మోహన్ పాల్గొనగా, షీ టీమ్ ఎస్ఐ కమలాభాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న వేధింపులు, మహిళల భద్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించాల్సిన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# హిందూ సామ్రాట్ టీమ్ ఆహ్వానం

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,20.** హిందూ సామ్రాట్ టీమ్ ఆహ్వానం మేరకు మన హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనార్ ఆదివారం హమాలీబస్తి లోని ధర్ష వద్ద హిందూ సామ్రాట్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపనికి వచ్చి పంతులు వేదమాంత్రాలతో చేస్తున్న పూజ లో పాల్గొని విఘ్నానాయకునికి పూజ లు చేసి హారతి కూడా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమములో సందీప్, దినేష్, పవన్, మూర్తి, యాదగిరి?క్. సత్యనారాయణ శుభాష్,రవి, నిర్మల విజయమ్మ చెందన బస్తి వాసులు దుర్గ, అరుణ,శ్యామ్ సంపత్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు



edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136